మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | మంగళవారం • 21-2-2023 • సంపుటి:7 • సంచిక:47 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, మంగళవారం, తిథి: విదియ, ఉ.9.05 నుంచి రేపు ఉ.5.58 వరకు, నక్షత్రం: పూర్వాభాద్ర, ఉ.9.00 నుంచి రేపు ఉ.6.38 వరకు, వర్జ్యం: మ.3.31-4.59 వరకు, దుర్ముహూర్తం: మ.12.06 నుంచి 12.52 వరకు, రాహుకాలం: మ.3.23-4.49 వరకు

‘ఆపరేషన్ దోస్త్’ సక్సెస్ చేశారు.. వెల్ డన్..

రెస్క్యూ, మెడికల్ బృందాలకు ప్రధాని మోదీ కితాబు

2

ఒక దేశంలా పనిచేయండి

2 పాక్‌కు ఐఎంఎఫ్ హితవు!

పరిశ్రమలను ప్రోత్సహిద్దాం

- చేయిపట్టుకుని నడిపించేలా పారిశ్రామిక విధానం ఉండాలి
- స్థాపన నుంచి మార్కెటింగ్ వరకూ సహకారం
- స్టార్టప్స్‌కు అధిక ప్రాధాన్యం
- విశాఖలో పెద్ద భవనం నిర్మించండి
- అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు
- నూతన పారిశ్రామిక విధానంపై అధికారులతో సమీక్ష

అమరావతి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): రాష్ట్రంలో పరిశ్రమలను చేయిపట్టుకొని నడిపేలా పారిశ్రామిక విధానం ఉండాలని ఏపీ సీఎం జగన్ అన్నారు. పరిశ్రమల శాఖపై సమీక్ష నిర్వ హించిన ఆయన.. కొత్త పారిశ్రామిక అభివృద్ధి విధానంపై చర్చించారు. ''పరిశ్రమల స్థాపన నుంచి మార్కెటింగ్ వరకు వ్యాపారవేత్తలను ప్రోత్సహించేలా విధానం ఉండాలి. మార్కెటింగ్ టైఅప్ విధానంపై దృష్టి సారించాలి. అంతర్జాతీయ టైఅప్‌లతో ఎంఎస్ఎంఈలు మరింత అభివృద్ధి చెందుతాయి. ఈ రంగంలో పోటీ ఎక్కువగా ఉంటుంది. సరైన మార్కెటింగ్ వ్యవస్థను చూపిస్తే పరిశ్రమలు మరింత రాణిస్తాయి'' అని సీఎం జగన్ అన్నారు. కాన్సెప్ట్, కమిషనింగ్, మార్కెటింగ్ విభాగాల్లో చేయూత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎంఎస్ఎంఈ పాలసీ, అడ్వైజ్, అసిస్ట్ అండ్ సపోర్టివ్‌గా ఉండాలని చెప్పారు. స్టార్టప్స్ కోసం విశాఖలో పెద్ద భవనం నిర్మించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. మంచి లొకేషన్‌లో భవనాన్ని నిర్మించాలని సూచించారు. అదే భవనంలో పరిశ్రమల శాఖ కార్యాయం కూడా ఉండాలని.. స్టార్టప్స్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పోర్ట్ ఆధారిత పరిశ్రమలు కోసం మౌలిక ..మిగతా 2లో

ఎమ్మెల్సీ ఎన్నికలకు.. వైసీపీ అభ్యర్థులు వీరే

- 18 మంది పేర్లు ప్రకటన
- సామాజిక న్యాయానికి అధిక ప్రాధాన్యం
- ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోన్న నేపథ్యంలో.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికపై సుదీర్ఘ కసరత్తు చేశారు వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. సామాజిక సమీకరణకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నట్టు స్పష్టంగా కనిపిస్తోంది.. మరోపారి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చారు సీఎం జగన్.. మొత్తంగా.. ఏపీలో స్థానిక, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులు, గవర్నర్ కోటాలో అభ్యర్థుల పేర్లను ప్రకటిచింది వైసీపీ. 18 ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల పేర్లను వైసీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ఇవాళ ప్రకటించారు. సామాజిక న్యాయానికి వైఎస్సార్సీపీ, పార్టీ ..మిగతా 2లో

కోర్టులు చట్టాలు చేయలేవు

- వివాహానికి కనీస వయసుపై పార్లమెంటుదే నిర్ణయం
- సుప్రీం కోర్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: దేశంలో స్త్రీ, పురుషుల వివాహానికి కనీస వయసు ఒకే విధంగా అండాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను భారత సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. కొన్ని విషయాలను పార్లమెంటు మాత్రమే తేల్చుతుందని.. కోర్టులు చట్టాలు చేయలేవంటూ సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు స్పష్టం చేసింది. స్త్రీ, పురుషుల వివాహ వయసుకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. ఈ విషయంలో చట్టం చేయాలంటూ పార్లమెంటుకు కూడా ఆదేశాలు ..మిగతా 2లో

ఎన్నికల సంఘాన్ని రద్దు చేయాలి

ముంబయి, ఫిబ్రవరి 20: మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గాన్నే అసలైన శివసేనగా గుర్తిస్తూ పార్టీ పేరు, ఎన్నికల గుర్తును వారికి కేటాయించిన ఈసీ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. శివసేన సస్పెండ్ చేసిన ..మిగతా 2లో

‘స్మార్ట్’ మీటర్లపై ఆందోళన వద్దు

- ఎన్నో ఉపయోగాలున్నాయి
- విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): స్మార్ట్ విద్యుత్ మీటర్లతో చాలా ఉపయోగాలు ఉన్నాయని.. అనవసరమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ సీ.వీ.నాగార్జున రెడ్డి. తిరుపతి ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో 18వ రాష్ట్ర స్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది.. ఆ సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యవసాయ విద్యుత్ మీటర్లతో డబ్బులు వసూలు చేస్తామనే ప్రచారం అపోహ మాత్రమేనని కొట్టిపారేశారు.. ఉచిత విద్యుత్ మీటర్ల విషయంలో రైతులకు ఎలాంటి ఆందోళన అవసరంలేదన్నారు.. 30 ఏళ్లకు సరిపడా ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.. ఉచిత విద్యుత్ అందించేందుకు సిక్కిం నుండి 7వేల మెగా వాట్ల సోలార్ పవర్ ను ప్రభుత్వం కొనుగోలు చేసిందని.. ప్రతి యూనిట్ కు అకౌంటబిలిటీ కోసమే విద్యుత్ మీటర్లు ఏర్పా టు చేస్తున్నామని ప్రభుత్వం స్పష్టంగా ఉంది గుర్తుచేశారు.. అసలు, స్మార్ట్ విద్యుత్ మీటర్లతో చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు.. 200 యూనిట్లకు పైగా వినియోగించే వారికి త్వరలో ప్రీపెయిడ్ మీటర్లు అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ సీ.వీ.నాగార్జున రెడ్డి.

ఇంత గొప్ప మార్పు ఎప్పుడూ జరగలేదు

- నేను చేయాల్సింది నేను చేశా
- మీ బాధ్యతను మీరు నిర్వర్తించండి
- ఎమ్మెల్సీ అభ్యర్థులతో సీఎం జగన్ భేటీ

అమరావతి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ రోజు అభ్యర్థులను ప్రకటించింది.. 18 మంది పేర్లను ఖరారు చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఇక, ఆ తర్వాత క్యాంప్ కార్యాలయానికి వెళ్లి వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో సమావేశం అయ్యారు కొందరు ఎమ్మెల్సీ అభ్యర్థులు. ముఖ్యమంత్రి జగన్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనను కలిసిన అభ్యర్థులతో కాసేపు మాట్లాడిన సీఎం జగన్.. కీలక సూచనలు చేశారు. ఎప్పుడూ జరగని విధంగా సామాజిక న్యాయాన్ని చేస్తున్నాం. ఈ విషయాన్ని మనం గర్వంగా చెప్పుకోగలం.. 18 మంది పేర్లను ఖరారు చేశాం.. అందులో 14 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన వారే ఉన్నారు. మిగిలిన వారికి 4 సీట్లు ఇచ్చాం.. ఇందులో కూడా ఒక్కో సామాజిక వర్గానికి ఒక్కటి ఇచ్చామన్నారు.. అయితే, మనం చేస్తున్న సామాజిక న్యాయం ప్రతి గడపకూ తెలియాలి.. ప్రతి నియోజకవర్గంలో చెప్పాలి.. ఇంత గొప్ప మార్పు ఎప్పుడూ జరగలేదన్నారు.ఇక, ఇంత పారదర్శకంగా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారులకు లంచాలకు తావులేకుండా పథకాలు అందిస్తామని తెలిపారు సీఎం వైఎస్ జగన్.. విద్య, వ్యవసాయం, ..మిగతా 2లో

ఎన్‌పీఎస్ నిధులు ఇచ్చేదే లేదు

పలు రాష్ట్రాలకు కేంద్రం ఝలక్

జైపూర్, ఫిబ్రవరి 20: జాతీయ పింఛను విధానం విషయంలో కొన్ని రాష్ట్రాలతో విభేదాలు కొనసాగుతున్న వేళ.. కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రాల ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఎన్పీఎస్ కింద జమ అయిన చందాల సొమ్మును తిరిగి రాష్ట్రాలకు ఇచ్చేది లేదని మరోసారి ..మిగతా 2లో

గన్నవరంలో టెన్షన్ టెన్షన్

టీడీపీ ఆఫీసుపై వంశీ వర్గీయుల దాడి..!

అమరావతి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): మరోసారి గన్నవరం గరంగరంగా మారింది. కృష్ణా జిల్లా గన్నవరంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వర్గీయులు దాడి చేశారని చెబుతున్నారు. అయితే, వల్లభనేని వంశీపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బయల్దేరారు టీడీపీ ..మిగతా 2లో

పోలీసులు ఏ గాడిదలు కాస్తున్నారు..?

- రాష్ట్రంలో శాంతిభద్రతల్లేవు
- గన్నవరం ఘటనపై చంద్రబాబు ఆగ్రహం

అమరావతి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి చేసి, కారుకు నిప్పు పెట్టిన ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో స్పందించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ గూండాల దాడిని, వాహనా లను తగులబెట్టిన ఘటనను తీవ్రంగా ఖం డిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రాన్ని రావణకా ష్ఠంలా మార్చుతున్న జగన్ ఆ మంటల్లో కాలిపోవడం ఖాయమని పేర్కొన్నారు. వైసీపీ ఉన్మాదులు అరాచకాలు చేస్తుంటే పోలీసులు ఏ గాడిదలు కాస్తున్నారని చంద్రబాబు నిల దీశారు. ‘రాష్ట్రంలో శాంతిభద్రతలు అనేవే లే కుండా చేశారు. పోలీసు శాఖను మూ సేశారా? లేక వైసీపీలో విలీనం చేశారా? సీఎం ఫ్యాక్షనిస్ట్ మనస్తత్వానికి ఈ ఘటనలే ఉదాహరణ. రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకోవాలి. ఈ ఘటనకు కారకులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి’ అని ధ్వజమెత్తారు.

రౌడీ పాలనకు పరాకాష్ఠ: అచ్చెన్నాయుడు

గన్నవరం టీడీపీ కార్యాలయంపై ..మిగతా 2లో

తిహార్ జైలుకు మాగుంట రాఘవ

జ్యుడీషియల్ కట్టడీకి అప్పగింత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఒంగోలు వైసీపీ ఎంపీ మా గుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు రాఘవకు రౌస్‌కు అవెన్యూ కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేసిన రాఘవను ఈడీ 10 రోజుల ..మిగతా 2లో

టెలీ మెడిసిన్ సేవల్లో ఏపీ టాప్

- ఎంపీ విజయసాయి రెడ్డి

విజయవాడ, ఫిబ్రవరి 20, మనం బ్యూరో: టెలీ మెడిసిన్ సేవల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి సా ్థనంలో నిలిచిందని రాజ్యసభ స భ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా సోమ వారం పలు అంశాలు వెల్లడించారు. దేశం మొత్తం మీద అందిం చిన టెలీ మెడిసిన్ సేవల్లో ఆంధ్ర ప్రదేశ్ 30.84% సేవలు అందిం చి రికార్డు సృష్టించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.86 కోట్ల మందికి ..మిగతా 2లో

అమరరాజా బ్యాటరీస్‌పై ప్రజాభిప్రాయసేకరణ జరపండి

- ఏపీ పీసీబీకి సుప్రీం కోర్టు ఆదేశాలు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా పని చేస్తున్న అమరరాజా బ్యాటరీస్ కాలుష్య వ్యవహారంపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి షోకాజ్ నోటీసులపై గతంలో ఇచ్చిన స్టేను అత్యున్నత న్యాయస్థానం ఎత్తివేసింది. అయితే, సంస్థ మూసివేతపై హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ కొనసాగుతుందని జస్టిస్ అజయ్ రాస్తోగి, జస్టిస్ బేలా ఎం త్రివేదితో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. అమర రాజా బ్యాటరీస్ తీవ్ర కాలుష్యం వెద జల్లుతోందని, దీనివల్ల పరిసర ..మిగతా 2లో

భారీగా పెరిగిన గోధుమల ధర..

- ఎగుమతులకు కేంద్రం నో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా గోధుమల సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిలో, గోధుమ ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్న భారత దేశం వైపు ప్రపంచం దృష్టి పడింది. గోధుమలు పెద్దఎత్తున ఎగుమతి కావడంతో దేశీయంగా ధరలు భారీగా పెరిగాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఎగుమతులపై ..మిగతా 2లో

మంచిమాట

కేవలం విజయాల నుంచే కాదు, అపజయాల మీద నుంచీ ఎదగడం నేర్చుకోవాలి.

శుభోదయం

'ఆపరేషన్ దోస్త్' సక్సెస్ చేశారు.. వెల్ డన్..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: భూకంపం కారణంగా టర్కీ, సిరియా దేశాల్లో దాదాపు 40 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వేలాది భవనాలు కుప్పకూలిపోయాయి. లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో భూకంప బాధిత దేశాలకు సాయం చేసేందుకు భారత్ తన చేయూత అందించింది. టర్కీ, సిరియాల్లోని భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు అందించేందుకు ఆపరేషన్ దోస్త్ చేపట్టింది. దీనిలో భాగంగా భారత్ నుంచి రెస్క్యూ, మెడికల్ బృందాలను పంపింది. ఆపరేషన్ దోస్త్ కింద మోహరించిన భారత ఆర్మీ వైద్య బృందం సహాయక చర్యలు ముగియడంతో భూకంప బాధిత దేశం టర్కీ నుంచి తిరిగి వచ్చింది. ఫిబ్రవరి 6న రెండు దేశాల్లోని వివిధ ప్రాంతాలు భూకంపం బారినపడి 40 వేల మందికి పైగా మృతి చెందిన నేపథ్యంలో టర్కీతో పాటు సిరియాకు సహాయం అందించేందుకు భారత్ 'ఆపరేషన్ దోస్త్'ను ప్రారంభించిందని ప్రభుత్వ అధికారులు పేర్కొన్నారు.భూకంపం సంభవించిన టర్కీయేలో మోహరించిన భారతీయ విపత్తు సహాయక బృందాలతో ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం సంభాషించారు. వారు పనిని సక్సెస్ చేయడంతో ప్రధాని వారిని ప్రశంసించారు. టర్కీ, సిరియాలో 'ఆపరేషన్ దోస్త్'లో పాల్గొన్న సిబ్బందితో తాను సంభాషించానని ప్రధాని మోదీ ట్వీట్‌లో తెలిపారు. విపత్తు సహాయక చర్యలలో వారి కృషి అభినందనీయమని ఆయన అన్నారు. ఫిబ్రవరి 7న భూకంప ప్రభావిత దేశానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలన్న ప్రధాని మోదీ ఆదేశాల మేరకు మొత్తం మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అక్కడికి పంపారు.

ఒక దేశంలా పనిచేయండి..

న్యూయార్క్, ఫిబ్రవరి 20: ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోన్న పాకి స్థాన్.. దివాలా అంచుకు చేరుకున్నట్లు వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకుగానూ సాయం కోసం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థతో చర్చలు జరుపుతోంది. ఈ వ్యవహారంపై ఐఎంఎఫ్ స్పందిస్తూ.. పాకిస్థాన్ ఒక దేశంలా పనిచేయాలనుకుంటే.. అధిక సంపాదనపరులు పన్నులు చెల్లించేలా, అర్హులకే రాయితీలు లభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. 6.5 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజీపై ఇరుపక్షాలు ఇటీవల నిర్వహించిన తొమ్మిదో సమీక్ష ఎటువంటి ఫలితం లేకుండా ముగిసిన తరుణంలో ఈ వ్యాఖ్యలు కీలకంగా మారాయి. జర్మనీలో జరుగుతోన్న 'మ్యూనిక్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్'లో భాగంగా ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టలీనా జార్జివా ఓ వార్తాసంస్థతో మాట్లాడారు. 'ఒక దేశంలా పనిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పాక్‌ను కోరుతున్నాం. అప్పులు మరింత దిగజారే విపత్కర పరిస్థితులు తెచ్చుకోకూడదని సూచిస్తున్నాం. పాక్ పేద లను ఆదుకోవాలనే విషయంలో ఐఎంఎఫ్ స్పష్టంగా ఉంది. ఇక్కడ రెండు విషయాలను స్పష్టం చేస్తాన్నాం. ఒకటి.. పన్ను రాబడి. ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగంలో బాగా సంపాదించే వారు ఆర్థిక వ్యవస్థకు సహకరించాలి. రెండు.. రాయితీలు సంపన్నులకు కాకుండా అర్హులకే అందజేయాలి' అని ఐఎంఎఫ్ చీఫ్ తెలిపారు.ఇదిలా ఉండగా.. బెయిలౌట్ ప్యాకేజీపై ఐఎంఎఫ్‌తో పాక్ చర్చలు జరుపుతోంది. దేశంలో విదేశీ మారక నిల్వలు ఇప్పటికే దాదాపు 3 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇవి కేవలం మూడు వారాల దిగుమతులకే సరిపోతాయి. ఈ నేపథ్యంలో ఐఎంఎఫ్ ఉద్దీపన ప్యాకేజీని అందుకోవడానికి చెప్పిన షరతులను అమలు చేయడానికి పాక్ చర్యలు తీసుకుంటోంది. బడ్జెట్ లోటును తగ్గించుకొని నికర పన్ను వసూళ్లను పెంచుకోవడమే లక్ష్యంగా ఇటీవల మినీ బడ్జెట్‌ను ఆవిష్కరిం చింది. దీంతో పెట్రోల్ ధరలు గణనీయంగా పెరిగాయి. తాము విధించిన షరతులను అమలుచేయడానికి పాకిస్థాన్‌కు మార్చి 1 వరకు గడువునిచ్చింది.

కోర్టులు చట్టాలు చేయలేవు

(మొదటిపేజీ తరువాయి)

జారీ చేయలేమని స్పష్టం చేసింది. వివాహం చేసుకునేందుకు గానూ స్త్రీ, పురుషులకు కనీస వయసు ఒకే విధంగా ఉండాలంటూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ పిటిషన్ దాఖలు చేశారు. మహిళా వయసు కూడా 21కి పెంచాలని అందులో పేర్కొన్నారు. దీనిని పరిశీలించిన జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. 'ఈ విషయాన్ని పార్లమెంటుకు వదిలిపెట్టాలి. ఇక్కడ మనం చట్టాలు రూపొందించలేం. రాజ్యాంగానికి మనమే ప్రత్యేక సంరక్షకులమని భావించకూడదు. పార్లమెంటు కూడా ఆ బాధ్యత నిర్వర్తిస్తుంది' అని వ్యాఖ్యానించింది. ఈ క్రమంలోనే పిటిషన్‌ను తోసిపుచ్చింది. దేశంలో ప్రస్తుతం వివాహం చేసుకునేందుకు పురుషులకు కనీస వయసు 21 కాగా మహిళలకు 18గా ఉంది. ఇలా వేర్వేరుగా ఉండటానికి ఎటువంటి శాస్త్రీయ ఆధారం లేదని.. ఇది మహిళలపై వివక్ష చూపించడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. వివాహం చేసుకునే మహిళలకూ కనీస వయసును 21కి పెంచాలన్నారు. పిటిషన్ అభ్యర్థనను పరిశీలించిన సుప్రీం ధర్మాసనం.. నిబంధనలను కొట్టివేయడం వల్ల మహిళలకు వివాహ వయసు అనేది ఉండదని పేర్కొంది. చట్టసవరణ చేయాలని పిటిషినర్ కోరుతున్నారని.. కానీ, చట్టం చేయమని పార్లమెంటుకు కోర్టు ఆదేశాలు ఇవ్వలేవని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టేసింది. ఇదిలాఉంటే, ఈ అమ్మాయిల వివాహానికి కనీస వయసును 21కి పెంచుతూ కేంద్ర కేబినెట్ ఇప్పటికే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

ఎన్నికల సంఘాన్ని రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేల వ్యవ హారం సుప్రీంకోర్టులో ఉన్నందున పార్టీ పేరు, గుర్తు కేటాయింపుపై ఇప్పుడే నిర్ణయం తీసుకోవద్దని గతంలోనే కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించినా పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సంఘాన్ని రద్దు చేయాలని వ్యాఖ్యానించిన ఠాక్రే.. ఎన్నికల కమిషనర్లను సైతం ప్రజలే ఎన్నుకోవాలన్నారు. తాము అభ్యర్థించినా అంత త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఈసీకి ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించామని.. మంగళవారం విచారణ జరుగుతుందని తెలిపారు. సుప్రీం కోర్టే తమకు చివరి ఆశాకిరణం అన్నారు. రాజ్యాంగబద్ధమైన సంస్థల సాయంతో ప్రజాస్వామ్యాన్ని బీజేపీ నాశనం చేస్తోందని విరుచుకుపడ్డారు. శివసేనను అంతమొందించాలన్న బీజేపీ కుట్రలో భాగంగానే తమ నుంచి పార్టీ పేరు, గుర్తును లాక్కొన్నారన్నారు. తమ నుంచి అన్నీ దోచుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పార్టీ పేరు, ఎన్నికల గుర్తును లాక్కున్నారు గానీ.. ఠాక్రే పేరును మాత్రం దోచుకోలేరన్నారు. ఈరోజు జరిగినట్టే రేపు ఇంకే పార్టీలకైనా జరగొచ్చని.. ఇదే పరిస్థితి కొనసాగితే.. 2024 తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం గానీ ఎన్నికలు గానీ ఉండవు'' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని వర్గాన్ని నిజమైన శివసేనగా గుర్తిస్తూ వారికి పార్టీ పేరు, ఎన్నికల గుర్తును కేటాయించడాన్ని సవాల్ చేస్తూ మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీన్ని అత్యవసర విచారణ జాబితాలో చేర్చాలని ఠాక్రే వర్గం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టును అభ్యర్థించగా.. అందుకు సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం నిరాకరించింది. నిబంధనలు అందరికీ సమానంగా వర్తిస్తాయని పేర్కొన్న సీజేఐ.. సరైన ప్రక్రియను అనుసరించి మంగళవారం న్యాయస్థానం ముందుకు రావాలని సూచించారు.

పోలీసులు ఏ గాడిదలు కాస్తున్నారు..?

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే వంశీ అనుచరులు దాడి చేసి విధ్వంసం సృష్టించడంపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో స్పందించారు. ఎమ్మెల్యే వంశీ కనుసన్నల్లోనే టీడీపీ కార్యాలయంపై దాడి జరిగిందని ఆరోపించారు. వైసీపీ రౌడీ మూకలు దాడి చేస్తుంటే పోలీసులు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి రౌడీ పాలనకు పరాకాష్ఠ అని అచ్చెన్నాయుడు విమర్శించారు. టీడీపీ ఆఫీసుపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

పరిశ్రమలను ప్రోత్సహిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

సదుపాయాలు కల్పన దిశగా దృష్టి సారించాలని.. ఈ అంశాల ప్రాతిపదికగా ఇండస్ట్రియల్ పాలసీలో ప్రతిపాదనలు తయారు చేయాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. కాగా, పెట్టుబడులు ఆకర్షించడానికి ప్రయత్నాలు సాగిస్తూనే ఉంది ఏపీ ప్రభుత్వం.. కొత్తగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవాళ్లకు ఆఫర్లు కూడా ఇస్తున్న విషయం విదితమే.

ఎమ్మెల్సీ ఎన్నికలకు.. వైసీపీ అభ్యర్థులు వీరే

(మొదటిపేజీ తరువాయి)

అధినేత వైఎస్ జగన్ కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా వెల్లడించారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట వేశాం. బీసీలంటూ బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు.. బ్యాక్‌బోన్ క్లాస్. అధికా రంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు డిప్యూటీ సీఎం పదవులు ఇచ్చా మని గుర్తుచేశారు. ఓట్ల కోసం నినాదాలు ఇచ్చే పార్టీ మాది కాదు. వారిని అధికారంలో భాగస్వామ్యం చేశాం. సీఎం వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే కోటాలో ఏడుగురు, స్థానిక కోటాలో 9 మంది అభ్యర్థులు, గవర్నర్ కోటాలో మరో ఇద్దరి పేర్లను ప్రకటించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఇక, మొత్తం 18 స్థానాలకు వైసీపీ ప్రకటించిన అభ్యర్థులను సామాజిక తరగతుల వారీగా చూస్తే.. బీసీలు 11, ఎస్సీలు 2, ఎస్టీ 1, వోసీలకు 4 స్థానాలు కేటాయించారు వైసీపీ అధినేత వైఎస్ జగన్.

స్థానిక సంస్థల కోటా అభ్యర్థులు..

1. నర్తు రామారావు (శ్రీకాకుళం)
2. కుడిపూడి సూర్యనారాయణ (తూర్పుగోదావరి)
3. వంకా రవీంద్రనాథ్ (పశ్చిమగోదావరి)
4. కవురు శ్రీనివాస్ (పశ్చిమగోదావరి)
5. మేరుగు మురళీధర్ (శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు)
6. సిపాయి సుబ్రహ్మణ్యం (చిత్తూరు)
7. పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి (కడప)
8. ఎ.మధుసూదన్ (కర్నూలు)
9. ఎస్.మంగమ్మ (అనంతపురం)

ఎమ్మెల్యేల కోటా అభ్యర్థులు..

1. పెన్మత్స సూర్యనారాయణరాజు (విజయనగరం)
2. పోతుల సునీత (బాపట్ల)
3. కోలా గురువులు (విశాఖపట్నం)
4. బొమ్మి ఇజ్రాయల్ (బీఆర్ అంబేద్కర్ కోనసీమ)
5. జయమంగళ వెంకటరమణ (ఏలూరు)
6. చంద్రగిరి ఏసురత్నం (గుంటూరు)
7. మర్రి రాజశేఖర్ (పల్నాడు)

గవర్నర్ కోటా అభ్యర్థులు..

1. కుంభా రవిబాబు (అల్లూరి సీతారామరాజు)
2. కర్రి పద్మశ్రీ (కాకినాడ)

టెలీ మెడిసిన్ సేవల్లో ఏపీ టాప్

(మొదటిపేజీ తరువాయి)

టెలీ మెడిసిన్ సేవలు అందించి మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు విలువైన వైద్య సేవలు అందించిందని అన్నారు. ఏపీ తరువాత స్థానంలో పశ్చిమ బెంగాల్ నిలిచిందని అన్నారు. జగనన్న విద్యా కానుకతో విద్యార్థులకు మేలు జగనన్న విద్యా కానుక కింద ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఖరీదైన బ్యాగులు, సౌకర్యవంతమైన బూట్లు, ఆకర్షణీయమైన యూనిఫామ్‌లు, 6,7,8 తరగతుల విద్యార్థులకు ద్విభాషా పాఠ్యపుస్తకాలు అందించడం ద్వారా విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెరుగతుందని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు సకాలంలో విద్యా కానుక కిట్లు అందించేలా విద్యాశాఖ సన్నద్ధం అవుతోందని అన్నారు.

ఏపీకి మరిన్ని వందేభారత్ ట్రైన్లు కావాలి..

విశాఖ-సికింద్రాబాద్ వందే భారత్ ట్రైన్ పెద్ద ఎత్తున విజయవంతం కావడం ఆంధ్రప్రదేశ్‌కు అదనపు ట్రైన్లు నడపాల్సిన ఆవశ్యకత తెలియజేస్తుందని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు చెన్నై, బెంగళూరు నగరాలకు విశాఖ నుంచి స్లీపర్ కోచ్ వందేభారత్ ట్రైన్ కేటాయించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను కోరుతున్నట్లు తెలిపారు.ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి వైద్య సౌకర్యాలు మెరుగు పరచాలి దేశంలో అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో, వైద్య కళాశాలల్లో అవయవ మార్పిడి కి సంబందించి వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని విజయసాయి రెడ్డి కోరారు. అవయవ మార్పిడిలో సాలీనా 27% వృద్ధి నమోదయ్యిందని అన్నారు. అయితే అవయవ మార్పిడి సంబందించి వైద్య సదుపాయాలు కొన్ని ఆసుపత్రులకే పరిమితమై ఉన్నాయని ఆయన అన్నారు.

అమరరాజా బ్యాటరీస్‌పై ప్రజాభిప్రాయసేకరణ జరపండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల జలాల్లో సీసం ధాతువులు పెరుగుతున్నందున సంస్థను మూసివేయాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) గతంలో షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సదరు నోటీసులపై చట్ట ప్రకారం ముందుకు వెళ్లవచ్చని హైకోర్టు తీర్పునిచ్చింది. దీనిని సవాల్ చేస్తూ బ్యాటరీస్ సంస్థ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రాజకీయ కారణాలతో ఇప్పటి వరకు 34 సార్లు నోటీసులు ఇచ్చి తమను వేధిస్తున్నారని అమరరాజా తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, ఆదినారాయణరావు సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. షోకాజ్ నోటీసులపై చట్టప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ జరిపి నిర్ణయం తీసుకోవాలని పీసీబీకి సుప్రీం కోర్టు ఆదేశించింది.

నోటీసులపై న్యాయ పరిష్కారాల కోసం ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత జారీ చేసే ఉత్తర్వులను నాలుగు వారాల పాటు నిలుపుదల చేయాలని తెలిపింది.

తిహార్ జైలుకు మాగుంట రాఘవ

(మొదటిపేజీ తరువాయి)

కస్టడీకి తీసుకున్న విషయం తెలిసిందే. నేటితో కస్టడీ గడువు ముగియడంతో రాఘవకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. మార్చి 4వ తేదీ వరకు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంటారు. కోర్టు ఆదేశాల మేరకు రాఘవను తిహార్ జైలుకు తరలించారు. సౌత్ గ్రూప్ తరఫున చెల్లించిన రూ.100 కోట్ల ముడుపుల వ్యవహారంలో రాఘవ పాత్ర ఉందని, ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన నిందితులతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని విచారణ సందర్భంగా గతంలో ఈడీ వాదనలు వినిపించింది. కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని, తదుపరి విచారణ కోసం రాఘవను కస్టడీకి ఇవ్వాలని కోరింది. ఈడీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు 10 రోజుల ఈడీ కస్టడీకి అనుమతిచ్చింది. గుంట రాఘవకు తయారీ, హోల్‌సేల్ వ్యాపారం, 2 రిటైల్ జోన్స్ కూడా ఉన్నాయని విచారణ సందర్భంగా ఈడీ కోర్టుకు వివరించింది. రూ.వంద కోట్ల ముడుపుల్లో రాఘవ కీలకంగా వ్యవహరించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో ఇప్పటికే శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్, అభిషేక్, సమీర్, అమిత్ అరోరా, బినోయ్ అరెస్టు అయ్యారని పేర్కొంది. శరత్ రెడ్డితో రాఘవకు మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపింది. ముడుపుల సమీకరణలో సమీర్ మహేంద్రు కీలకంగా వ్యవహరించారని పేర్కొంది. ఇండో స్పిరిట్ కంపెనీలో రాఘవకూ భాగస్వామ్యం ఉందని.. దీన్నుంచి ఆయనకు వాటా వెళ్తోందని పేర్కొంది. మద్యం విధానంతో లబ్ధి పొందేందుకు ముడుపులు ఇచ్చారని.. ఈ ముడుపులను హవాలా మార్గంలో చెల్లించారని కోర్టుకు వివరించింది. ఇప్పటికే దాఖలు చేసిన ఛార్జ్‌షీట్లలో వివరాలు పొందుపరిచామని కోర్టుకు తెలిపింది. సుమారు 30 మంది సాక్షుల వాంగ్మూలం కూడా నమోదు చేశామని వివరించింది. తాజాగా ఈడీ కస్టడీ ముగియడంతో మార్చి 4 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

భారీగా పెరిగిన గోధుమల ధర

(మొదటిపేజీ తరువాయి)

నిషేధం విధించింది. గోధుమల ధర పెరగడంతో.. భారత ప్రభుత్వం గోధుమ ఎగుమతులపై ఆంక్షలు విధించింది. నవంబర్ 2022 నుంచి దేశంలో ఎగుమతి పరిమితులు ఉన్నాయి. ధరల పెరుగుదల కారణంగా గత ఏడాది మే 14న కేంద్రం ఎగు మతులపై భారత్ పూర్తి నిషేధం విధించింది. తరువాత రాయి తీలతో ఎగుమతులు అనుమతించబడ్డాయి.ాారతదేశ ఎగుమ తులను పరిశీలిస్తే, డిసెంబర్‌లో బంగ్లాదేశ్, భూటాన్‌లకు భారత దేశం 391 టన్నుల గోధుమలను ఎగుమతి చేసింది. నవంబర్ 2022లో, భూటాన్‌కు మాత్రమే 375 టన్నుల గోధుమలు ఎగుమతి చేయబడ్డాయి. బంగ్లాదేశ్, ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలకు అక్టోబర్‌లో 65,684 టన్నులు ఎగుమతి అయ్యాయి. భారతదేశం ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో 69 దేశాలకు 4.6 మిలియన్ టన్నుల గోధుమలను ఎగుమతి చేసింది.

తగ్గేదేలే అంటున్న కిమ్ జాంగ్ ఉన్

48 గంటల్లోనే మరో క్షిపణి ప్రయోగం

న్యూఢిల్లీ: ఉత్తర కొరియా దూకుడుగా వరుస క్షిపణి ప్రయోగాలకు తెగబడుతోంది. ఒక బాలిస్టిక్ క్షిపణి ప్రయోగించిన రెండు రోజుల్లోనే మరో రెండు బాలిస్టిక్ కిపణులను ప్రయోగించింది. ఈ విషయాన్ని ఉత్తర కొరియా ప్రభుత్వ మీడియా ధృవీకరిచింది కూడా. ఎలాంటి హెచ్చరికలు ఖాతరు చేయకుండా ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ వరుస క్షిపణి ప్రయోగాలను కొనసాగిస్తూనే ఉన్నాడు. వాస్తవానికి ఉత్తర కొరియా గత శనివారమే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని జపాన్ పశ్చిమ తీరంలో ప్రయోగించింది. దీంతో అమెరికా ఆదివారం దక్షిణ కొరియా, జపాన్‌తోనూ విడిగా ఉమ్మడి వైమానికి విన్యాసాలను నిర్వహించింది. ఈ నేపథ్యంలోనే ఉత్తర కొరియా సోమవారం తూర్పు తీరంలో రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఈ క్షిపణులను బహుళ రాకెట్ లాంచర్‌తో సుమారు 395 కి.మీ, 337 కి.మీ దూరంలోని లక్ష్యాలను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించినట్లు ఉత్తర కొరియా పేర్కొంది. ఈ వ్యూహాత్మక అణ్వాయుధం శత్రు ఎయిర్ ఫీల్డ్‌ను నిర్వీర్యం చేయగలదని ఉత్తర కొరియా మీడియా వెల్లడించింది. అలాగే కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్ పసిఫిక్‌ను ఫైరింగ్ రేంజింగ్ మారుస్తామని హెచ్చరించింది. అంతేగాదు అధిక ఫ్రీక్వెన్సీతో మరిన్ని సైనిక చర్యలకు తెగబడటం అనేది యూఎస్ దళాల చర్యలపై ఆధారపడి ఉంటుందని ఆమె గట్టి వార్నింగ్ కూడా ఇచ్చారు. మరోవైపు జపాన్ రక్షణ మంత్రిత్వ శాఖ కూడా ఉత్తర కొరియా రెండు క్షిపణులను ప్రయోగించిందని, అవి గరిష్టంగా 50 కి.మీ నుంచి 100 కి.మీ ఎత్తుకు చేరుకున్నట్లు తెలిపింది. ఈ పరీక్షల విషయమై అత్యవసర యూఎన్ భద్రతా మండలి సమావేశానికి పిలుపునిచ్చినట్లు జపాన్ ప్రధాని పుమియో కిషిడా చెప్పారు. ఇదిలా ఉండగా, దక్షిణ కొరియా మాత్రం ఈ ప్రయోగాలను తీవ్రమైన రెచ్చగొట్టే చర్యగా పేర్కొంది. వెంటనే ఇలాంటి వాటిని నిలిపివేయాలని ఉత్తర కొరియాను హెచ్చరించింది. అలాగే ప్రతిఘటనలపై చర్చించడానికి జాతీయ భద్రత మండలి సమామేశాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ కొరియా అధ్యక్షుడు సుక్ యోల్ కార్యాలయం తెలిపింది. అంతేగాదు ఉత్తర కొరియా ఆయుధ కార్యక్రమాలకు సంబంధించి నలుగురు వ్యక్తులను, ఐదు సంస్థలపై ఆంక్షలను ప్రకటించింది.పైగా దీన్ని ఉత్తర కొరియా కవ్వింపు చర్యలకు ప్రతిస్పందనగా పేర్కొంది దక్షణ కొరియా. కచ్చితంగా దీనికి తగిన పర్యవసానాన్ని ఎదుర్కొనక తప్పదంటూ హెచ్చరించింది. దీని గురించి అమెరికా, జపాన్తోనూ చర్చిస్తానని దక్షిణ కొరియా మంత్రిత్వ శాఖ పేర్కొంది. కాగా, యూఎన్ ప్రతినిధి స్టెఫాన్ దుజారిక్ భద్రతా మండలి తీర్మానాలు ప్రకారం నిషేధించిన కవ్వింపు చర్యలను నిలిపేయాలని, అణ్వాయుధీకరణపై చర్చలు పునఃప ప్రారంభించాలని ఉత్తర కొరియాను కోరారు.

ఎన్‌పీఎస్ నిధులు ఇచ్చేదే లేదు

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేసింది. ఎన్పీఎస్ నిధులను తిరిగిస్తారని రాష్ట్రాలు అంచనా పెట్టుకోవద్దని, అది అసాధ్యమని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.రాజస్థాన్ వేదికగా పలు రంగాల వాటాదారులతో జరిగిన బడ్జెట్ అనంతర చర్చల్లో నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ''జాతీయ పింఛను విధానం కింద ఉద్యోగుల ఈపీఎఫ్‌వో నుంచి జమ అయిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం తిరిగివ్వాలని రాష్ట్రాలు చెబుతున్నాయి. ఇలాంటి అంచనాలేమైనా రాష్ట్రాలకు ఉంటే.. అది సాధ్యపడదని చెబుతున్నా. ఆ డబ్బుపై అధికారం ఉద్యోగులదే. ఆ డబ్బులకు వడ్డీ వస్తుంది. పదవీ విరమణ తర్వాతే ఆ డబ్బు ఉద్యోగుల చేతికి వస్తుంది. ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వాల చేతికి ఇవ్వడం అనేది కుదరని పని'' అని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అనంతరం దీనిపై ఆర్థికశాఖ కార్యదర్శి వివేక్ జోషీ స్పందిస్తూ.. ''కొన్ని రాష్ట్రాలు పాత పింఛను విధానాన్ని అమలు చేయడం, కేంద్రం కూడా అదే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేయడం మంచి పద్ధతి కాదు. ఎన్పీఎస్ నిధుల్లో తమ వాటా సొమ్మును వెనక్కి ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రస్తుతమున్న చట్టపరమైన నిబంధనల ప్రకారం ఆ మొత్తాన్ని రాష్ట్రాలకు ఇవ్వడం కుదరదు'' అని తేల్చిచెప్పారు. జాతీయ పింఛను విధానాన్ని కాంగ్రెస్ సహా కొన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వాలు.. పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాయి. పంజాబ్ కూడా ఇదే బాటలో నడిచేందుకు సిద్ధమైంది. అయితే, ఇటీవల అదానీ గ్రూప్ షేర్లు భారీగా పతనమైన నేపథ్యంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ మాట్లాడుతూ.. ఎన్పీఎస్ నిధులను కేంద్రం షేర్ మార్కెట్లలో పెట్టి.. ఉద్యోగులను తమ కర్మకు వదిలేయడం సరికాదని మండిపడ్డారు. ఎన్పీఎస్ నిధులను తిరిగిఇవ్వాలని, లేదంటే సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ఆర్థికమంత్రి దీనిపై స్పష్టతనిచ్చారు. కాగా.. జాతీయ పింఛను విధానం లేదా పాత పింఛను విధానంలో దేన్ని ఎంచుకోవాలనేది రాష్ట్రాల పరిధిలోని అంశమని కేంద్రం ఇప్పటికే పలు సందర్భాల్లో వెల్లడించింది.

ఇంత గొప్ప మార్పు ఎప్పుడూ జరగలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోగ్య రంగాల్లో మంచి మార్పులు తెచ్చాం.. ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. ఈరోజు మనం చేసింది ఒక ఎత్తు.. పదవులు తీసుకున్న వారు యాక్టివ్గా ఉండాలి.. విపక్షాల తప్పుడు ప్రచారంపై మనం కూడా అదే స్థాయిలో మన వాణిని వినిపించాలని సూచించారు. ఎమ్మెల్సీలుగా బాధ్యతలు తీసుకుంటున్నవారు. పార్టీ కోసం ఏం చేయగలుగుతామో.. అన్న అడుగులు వేయాలని స్పష్టం చేసిన ఆయన.. నేను చేయాల్సింది.. నేను చేశాను. ఇవ్వాల్సింది ఇచ్చాను.. పార్టీ పరంగా మీ బాధ్యతను నిర్వర్తించాలని, మీ తరపు నుంచి కోరుతున్నాను అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. ఈ సందర్భంగా పదవులు పొందుతున్న వారందరికీ శుభాంకాక్షలు తెలిపారు సీఎం జగన్.. పదవులు ఆశించిన వారు ఇంకా చాలా మంది ఉన్నారు.. ఉన్న పదువులు తక్కువ కాబట్టి.. అందర్నీ సంతృప్తి పరచలేమన్న ఆయన.. ఆశావహులందరికీ చెప్పే రీతిలో చెప్పుకుంటూ, వారి కన్విన్స్ చేసుకుంటూ పోవాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనే అధికార పార్టీని స్థాపించాం.. అధికారంలోకి వచ్చాం.. దేవుడి దయవల్ల మంచి పరిపాలన కొనసాగుతోందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.. వచ్చే ఎన్నికల్లో 175కి 175 , వై నాట్ అన్నరీతిలో పరిపాలన కొనసాగుతోందన్నారు.. గత ఎన్నికల్లో మెజార్టీ కంటే.. అత్యధిక మెజార్టీలు సాధిస్తామన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మరింత మందికి మేలు చేస్తాం అన్నారు. ఈ సారి మనం వడ్డీలకు, వడ్డెరలకు అనే కులాలకు ఇచ్చాం.. మిగిలిన కులాలకు తదుపరి దఫాలో తప్పకుండా ఇస్తామని హామీ

పంచాయితీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం

-ఎంపిడివో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 20(మనం న్యూస్): జి కే వీధి మండలంలోని అన్ని పంచాయితీలకు సోమవారం ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి వి టి జి సర్వే ఈ రోజుతో అన్ని పి వి టి జి గ్రామాలలో పూర్తి చెయ్యాలని తెలిపారు. అలాగే వేసవిలో మంచినీటి సమస్య రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఎం ఎల్ సి ఎన్నికలకు సంబంధించి మోడల్ కండాక్ట్ ఆఫ్ కోడ్ అమలుపరచాలని సూచించారు. ముఖ్యంగా స్టాఫ్ అటెండెన్స్ వంద శాతం ఉండాలని, ఇంటిపన్ను కూడా 100శాతం ఉండాలని తెలియజేశారు.

7 అప్ కు నూతన బ్రాండ్ అంబాసడర్ గా రష్మిక మందన్న

గాంధీనగర్, ఫిబ్రవరి 20,(మనం న్యూస్): ఈ ప్రేమికుల దినోత్సవ వేళ , ఆహ్లాదీకరించబడిన నూతన ప్రేమకథతో , క్లియర్ రిఫ్రెషింగ్ డ్రింక్ 7 అప్ నేడు యూత్ ఐకాన్, సూపర్ స్టార్ రష్మిక మందన్నను తమ బ్రాండ్ అంబాసిడర్గా నియమించుకున్నట్లు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ను వినోదాత్మక, ఉల్లాసపరిచే వీడియోతో వెల్లడించారు . దీనిలో అత్యద్భుతమైన ఉబెర్ కూల్ రష్మిక , 7 అప్ ఫిడో డిడో తన వాలెంటైన్గా పేర్కొంటూ అతనికి ఫైయింగ్ కిస్లను అందిస్తుంటుంది . రష్మిక మందన్న వురఫ్ నేషనల్ క్రష్ ఆఫ్ ఇండియా లక్షలాది మంది హృదయాలను తన పక్కింటి అమ్మాయి వ్యక్తిత్వంతో కొల్లగొట్టింది .ఈ నియామకం గురించి నసీబ్ పురి , సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్ , ఎనర్జీ , హైడ్రేషన్ అండ్ ఫ్లేవర్స్ , పెప్సికో ఇండియా మాట్లాడుతూ ' రష్మిక , తన తాజా చురుకైన వ్యక్తిత్వంతో అత్యంత వేగంగా భారతదేశం ఇష్టపడే యూత్ ఐకాన్లలో ఒకరిగా మారారు. 7 అప్ కు చక్కటి సరిజోడుగానూ నిలిచారన్నారు.

నూతన ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్ ప్రారంభం

గాంధీనగర్, ఫిబ్రవరి 20, (మనం న్యూస్:) టయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) తాజాగా తమ నూతన ఇన్నోవా క్రిస్టా కోసం బుకింగ్ లను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ నూతన ఇన్నోవా క్రిస్టా ఆధునీకరించబడిన ఫ్రంట్ ఫాసియాతో వస్తుందని పేర్కొంది. ఇది భారతీయ కుటుంబాలు, వ్యాపారవేత్తలు, కార్పోరేట్స్, ఫ్లీట్ యజమానుల అవసరాలను తీర్చనుందని తెలిపింది. తమ డీలర్ లేదా అవుట్లెట్, ఆన్లైన్ రూ.50వేలు చెల్లించి బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ నూతన ఇన్నోవా క్రిస్టా నాలుగు గ్రేడ్లలో ఐదు రంగులో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది.

మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మృతి

రామసముద్రం, ఫిబ్రవరి 20, మనం న్యూస్: రామసముద్రం మండలం తిరుమలరెడ్డి పల్లెకు చెందిన మాజీ సర్పంచ్ నగిరిమడుగు శ్రీనివాసులు 45 సోమవారం మృతి చెందారు. ఇతను గత కొన్ని ఏళ్లుగా మూత్రపిండాల వ్యాధి తో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటూ ఉండేవారు.ఈ నేపథ్యంలో సోమవారం తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో తిరుపతి సిమ్స్ కు తరలించగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇతను 2010 నుండి 2015 వరకు సర్పంచ్ గా ఉన్నారు. సర్పంచ్ కాక ముందుకొంత ఆంధ్రజ్యోతి దిన పత్రికకు విలేకరిగా పనిచేశారు.ఇతనికి ఒక కూతురు,ఒక కుమారుడు ఉన్నారు.

విద్యార్థులకు జీరో బాలన్స్ ద్వారా అకౌంట్లు

గాలివీడు, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : ఏపీజీబీ బ్యాంకులలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు జీరో బ్యాలెన్స్ ద్వారా అకౌంట్లను ఓపెన్ చేస్తున్నామని బ్యాంకు మేనేజర్ బాలాజీ పేర్కొన్నారు. సోమవారం నూలువీడులోని ఆవుల రెడ్డిగారి పల్లె లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆర్థిక అక్షర రాస్యత పై విద్యార్థులకు కళా జాతర ద్వారా అవగాహణ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీజీబీ బ్యాంకు ద్వారా డిపాజిట్ దారులకు అత్యధిక వడ్డీని అందజేస్తున్నామని పేర్కొన్నారు. అవసరమైన వారికి బంగారు రుణాలు,ట్రాక్టర్ లోన్లు ,ఎడ్యుకేషనల్ లోన్లు, హౌసింగ్ లోన్లు, వంటివి ఇస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాజాత సభ్యులు మరియు బ్యాంకు సిబ్బంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

సిద్ధవటం, ఫిబ్రవరి 20, మనం న్యూస్: సిద్ధవటం మండలంలో నీ రైతులు రబీ హలో సాగుచేసిన పంటలను సోమవారం అగ్రికల్చర్ ఏ డి ఏ,ప్రవీణ్ పంట నమోదు ప్రక్రియ చెక్ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా మూలపల్లె రెవెన్యూ గ్రామము సుమారుగా 30 మంది రైతుల సర్వే నెంబర్లను వారు వేసిన పంటలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.ఈ పరిశీలన లో భాగంగా గ్రామ వ్యవసాయ సహాయకులు చేసిన ఈ క్రాప్ నమోదులో ఎలాంటి తప్పులు చేయకుండా పంట నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏ. నాగేశ్వరరావు , బద్వేల్ డివిజన్ ఏడిఏ ,ఎం.నాగరాజు , మండల వ్యవసాయ అధికారి కె.రమేష్ రెడ్డి రైతు భరోసా సిబ్బంది టి.లక్ష్మీదేవి రైతులు పాల్గొనడం జరిగింది.

ఆర్తులకు అభయ ప్రదాత అనంతపురం శ్రీ గంగమ్మ తల్లి

- నేడు జాగారం, 21 నిండు తిరునాల , 22 న మైల తిరునాల

- రాయలసీమ పేరుగాంచిన జాతర అనంతపురం గంగమ్మ తల్లి జాతర

లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: అన్నమయ్య జిల్లారాయలసీమలోఅత్యంత ప్రసిద్ధిగాంచిన భక్తుల పాలిట కల్పతరువు శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి జాతర ఈరోజు జాగారము తో మొదలై మూడు రోజులపాటు జాతర నిర్వహించనున్నట్లు ప్రత్యేక అధి కారిర వీంద్రరాజు చెర్మెన్ నరసింహ రెడ్డి పేర్కొన్నారు.

జాతర విశిష్టత...

రాయలసీమ జిల్లాలలో పేరుగాంచిన అండి:అనంతపురం జిల్లా నుండి బయల్దేరిన గంగిరెద్దుల వాళ్లు గోనె సంచుల నుండి గంగమ్మ దేవత పలు ప్రాంతాలు తిరిగి ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలోని లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం వద్ద నెలకొన్న దేవాలయం ప్రాంగణం వద్ద కొలువుతీరినది. ఒకానొక రోజు అనంతపురం గ్రామం పెరంవండ్లపాల్లి లోని తిమ్మారెడ్డి వాళ్ళు తన పొలమును దున్నుటకు కావలసిన ఎద్దులకు కట్టి కంపతోడుగు లాగే ప్రయత్నించాడు. కానీ గంగమ్మ దేవత కదల లేదు రైతు సుమారు 7 గాండ్ల ఎద్దులతో ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు మోకులు తెగే వరకు ప్రయత్నించి విఫలం అయి ఇళ్లకు చేరుకున్నారు. ఆ రాత్రి ఆ రైతు తిమ్మారెడ్డి ఉత్త రెడ్డి గారికి స్వప్నములో శ్రీ గంగమ్మ తల్లి ప్రత్యక్షమై నేను పడమటి దేశము పడమటి ప్రాంతమైన అండి: అనంతపురం నుండి వచ్చి ఉన్నాను అని స్వప్నము నందు రైతుకు చెప్పినది నాకు పూజలు చేసి కంప తొడుగు ఉన్న ప్రదేశంలో దేవాలయం నిర్మించమని కోరినది. రైతు ఉదయం లేవగానే కుటుంబీకులతో కలిసి అక్కడికి వెళ్ళి పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి చిన్నగా తొడుగు తొలగించడం సులువుగా జరిగినది అప్పుడు అమ్మవారు అక్కడ రాయి రూపంలో దర్శనం అయినది రైతు తదుపరి అమ్మవారి దేవాలయం నిర్మించి నారు ఆనాటి నుండి ఈ గ్రామము అనంతపురం గ్రామం పిలువబడుతున్నారు. శ్రీ గంగమ్మ దేవత అక్కడ నుండి చాగలగుట్ట పల్లి గ్రామం వాళ్ళు వాళ్ళ ఇంటి యందు నెలకొని నాకు గొల్లపల్లి యాదవులతో పూజలు చేయించమని కోరి ఉన్నది అమ్మ మాకు సంతానం లేదు మాకు సంతాన భాగ్యం కలిగించి మేము పూజలు చేసుకుంటాం అని పూజించగా వారికి అమ్మవారు సంతానభాగ్యము కలిగించినది ఆనాటి నుండి ఈనాటి వరకు ఆ కుటుంబీకులతో పూజలు జరుగుతున్నాయి నాటి నుండి నేటి వరకు గొల్లపల్లి గ్రామం నుండి అమ్మవారు ఏడాది బయలుదేరి రోజు పాల్గుణ శుద్ధ పాడ్యమినాడు జాతర ప్రాంగణంలోకి చేరుకొని శ్రీ అనంతపురం గంగమ్మ జాతర వైభవంగా జరుగుచున్నది భక్తులు అమ్మవారిని ప్రీతిపాత్రమైన కండ్లు రంగులతో అలంకరించి తారు. నీలం బండ్లు చాందినీ బండ్లు కట్టుకొని అమ్మవారి దర్శనం చేసుకుని కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం గంగమ్మ తల్లి అని భక్తులు చెప్పుకొంటున్నారు. గంగమ్మ జాతరకు భక్తులు వచ్చే 3 మార్గాలు ఉన్నవి అనంతపురం గంగమ్మ జాతర జరిగే ప్రాంతానికి భక్తులు చేరుకోవడానికి రోడ్డు మార్గం ద్వారా మూడు దారులు భక్తులు రావచ్చు కడప నుంచి రాయచోటి మార్గము లోని చిట్లూరు కు పడమర వైపు మార్గము నుంచి జాతరకు చేరుకోవచ్చు. రాయచోటి వేంపల్లీ మార్గంలోని మర్రి చెట్టు వద్ద నుండి తూర్పు వైపున ఉండే రోడ్డు నుండి జాతరకు చేరుకోవచ్చు. లక్కిరెడ్డిపల్లి లోని ప్రభుత్వ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి కూడా గడ్డగుండ్ల రాచపల్లి,పెరంవండ్లపల్లి , ఈడీగ పల్లి మార్గం ద్వారా కూడా జాతరకు చేరుకోవచ్చు. తిరుణాల కార్యక్రమాలు 20వ తేదీ ఆదివారం అమ్మవారికి అత్యంత వైభవంగా జాగారం కే ఎస్ అర్ పల్లి పంచాయతీ చాగలగుట్టపల్లి (పల్లు కృష్ణారెడ్డి) అమ్మవారి ఇంటిలో ఈరోజు వైభవంగా జాగారం నిర్వహిస్తారు. 21 తెల్లవారు జామున 3 గంటలకు అమ్మవారు బయలు దేరి మద్ది రేవుల గ్రామం చోటపల్లి గ్రామాల మీదుగా జాతర ప్రాంగణం లోనికి ప్రేవేసిస్తుంది. అమ్మవారికి ఎదురు బోనాలు ఆయాగ్రామాల వారు పడతారు.ఆలయ ప్రాంగణంలోని కి రాగానే ఈడిగ (గౌళ్లు) కళ్ళు సాంగేము చేస్తారు. అనంతరం సిద్దులపూజ, మహిళలు సంతానం కోసం వరపడటారు. సిడి మాను ఏర్పాటు చేస్తారు. 21వ తేదీన మంగ్లవారం నిండు తిరణాల అమ్మవారికి పూజ, సర్వదర్శనం బోనాలు చాందిని బండ్లు ఊరేగింపు జరుగును.22వ తేదీన బుధ వారం మైల తిరునాల తో జాతర మహోత్సవం వైభవంగా ముగయును.

సాంస్కృతిక కార్యక్రమాలు....

20 వ తేదీ జాగారం అమ్మ వారి జాతర మహోత్సవాలు లో భాగంగా రాత్రి కీ మాస్టర్ భజన గురువు తుమ్మల హరినాథ్ బృందం వారిచే తాళం భజన కార్యక్రమం అన్నమాచార్య సంకీర్తనలు అనంతరం,హరికథా కాలక్షేపం, సాసవులు చిన్నమ్మ నాటకం నిర్వహించబడును. 21వ తేదీ రాత్రి చెక్కభజనలు కోలాటం, రేలా రే లా, జబర్దస్త్,బండలాగుడు మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడును. భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఈ ఓ రవీంద్ర రాజు:జాతరకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తామని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ ఓ రవీంద్ర రాజు తెలిపారు. త్రాగు నీటి కొరతను నివారిస్తాయని, మరుగుదొడ్లు ఏర్పాటు చేశామని, ఆలయానికి దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని, జాతర విజయవంతానికి అందరూ కృషి చేయాలన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి ఆలయ కమిటీ చైర్మన్ ... : సామల నరసింహరెడ్డి

జాతరకు వచ్చే మార్గం లో రాయచోటి వేంపల్లి రహదారిలోని మర్రిచెట్టు వద్ద, లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ద్వారము చోట ముఖద్వారాలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. వైద్య శిబిరాలు :జాతరలో యాత్రికులకు ఇబ్బందులు కలగకుండా మండలంలోని దేవలశీ పల్లి, కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు రియాజ్ బేగ్,సిద్దయ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయశీ వెనకనే శిబిరం ఏర్పాటు ఉంటుందని యాత్రికులు వినియోగించుకోవాలని వైద్య అధికారులు కోరారు. జాతరకు ఆర్టీసీవారు ప్రత్యేక బస్సులు రాయచోటి డిపో కడప డిపో,పులివెందుల డిపో నుంచి నడుపుతున్నారు.500 మంది తో పటిష్ట పోలీసు బందోబస్తు సి ఐ వరప్రసాద్ గంగమ్మజాతరలో 500 మంది తో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల దుర్వినియోగానికి పాల్పడిన అధికారులను విధుల నుండి తొలగించాలి

- ఎస్ఎఫ్ఐ

తిరుపతి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆర్ జె డి ప్రతాప్ రెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ విసి ప్రసాద రెడ్డిని తక్షణమే విధులు నుండి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం లో భాగంగా సోమవారం యూనివర్శిటీ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.మాధవ్ మాట్లాడుతూ:-- రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో అధికారులు వైసిపి బలపరుస్తున్న నేతలకు మద్దతుగా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రచారాన్ని సాగిస్తున్నారని, ఈ దుర్మార్గాలను ప్రశ్నిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై హత్యాయత్నం,మరిన్ని తప్పుడు కేసులను అనంతపురం, విశాఖపట్నం లో నమోదు చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లపై మోజు ఉంటే ప్రభుత్వ పదవులకి రాజీనామా చేసి అధికార పార్టీ అభ్యర్థులుగా ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ మరియు కడప ఆర్ జె డి ప్రతాప్ రెడ్డి అధికార పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసి ప్రజాబలాన్ని నిరూపించుకోవాలని సవాల్ చేస్తున్నట్టుగా తెలిపారు. ఇప్పటికే ఆర్జేడీ ప్రతాప రెడ్డి వ్యవహరిస్తున్న తీరు పై ఎన్నికల కమిషన్ విచారణ జరుపుతున్న బరితెగించి వ్యవహరించడం దుర్మార్గం పేర్కొన్నారు. ఎప్పుడూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించే ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా విశాఖ దశపల్ల హోటల్ లో ప్రయివేట్ డిగ్రీ కళాశాల ల తో సమావేశం నిర్వహించి అక్కడికి ప్రజా సంఘాల నాయకులు చేరుకోగానే దొడ్డి దారిలో పరిగెత్తుకుంటూ వెళ్ళిపోయాడని అంతటి ఉన్నతమైన స్థాయిలో హుందాగా వ్యవహరించకపోవడం వలన యూనివర్శిటీ కే మాయని మచ్చగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్, ఆఫీస్ బేరర్స్ అక్బర్,హరిత, నాయకులు పృథ్వి, శివ, మానిక, సునీల్, రంజిత్, హరీష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గజవాహనంపై ఊరేగిన ముగిలేశ్వర స్వామి

బంగారుపాలెం, ఫిబ్రవరి 20, మనం న్యూస్: బంగారుపాలెం మండలంలోని మొగిలి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా గజవాహనంపై మొగలేశ్వరుడు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సోమవారం ఈ సందర్భంగా ఆలయ వంశపార ధర్మకర్త ఎంబి విజయ్ కుమార్ కార్యనిర్వహణ అధికారి మునిరాజు వారి ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ అర్చకులు దండుపాని గురుకులు. రెడ్డప్ప గురువులు. అష్టేశ్వర గురుకుల. సోమేశ్వర గురుకుల. ఆధ్వర్యంలో ఆలయాన్ని శుభ్రపరచి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకం నిలిచారు. అనంతరం గత వారం రోజులుగా జరుగుతున్న మహాశివరాత్రి సందర్భంగా స్వామి అమ్మవారి ఉదయం అభిషేకం నిర్వహించారు. గజ వాహనంపై భక్తులకు నాలుగు మూడు వీధిలో దర్శన భాగ్యం కల్పించారు.. కామదేవ వాహనంపై ఊరేగిన ముగిలేశ్వరుడు.బంగారుపాలెం మండలంలోని మహాశివరాత్రి సందర్భంగా ఆ పరమశివుడు నాలుగు మూడో వీధుల్లో కామదేవాహనంపై పరమశివుడు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే నాలుగు మూడు

వీధిలో భక్తులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు కర్పూర హారతులు చేపట్టారు. అలాగే ఆలయ చుట్టుపక్కల త్వరలో వచ్చిన భక్తులకు అన్ని వస్తువులు ఏర్పాటు చేశారు. బంగారుపాలెం మండలంలోని మొగిలి. మొగలి వారి పల్లి. టేకు మంద. బండ్ల దొడ్డి. బంగారు పాల్యం ఇందిరమ్మ కాలనీ. తగ్గువారిపల్లి. చిత్తూరు. పలమనేరు. జిల్లా గానే జిల్లా తమిళనాడు. కర్ణాటక. ఆంధ్ర రాష్ట్రాల నుండి మహిళా భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. తరలి వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది కుమార్. మధు. బాలాజీ. పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

వీరభద్రాలయంలో లోక కల్యాణం కోసం చండీహోమం...

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: రాయచోటి లో వెలసిన వీరభద్రుని బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం లోక కళ్యాణంకోసం చండీ హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కి ఆలయ కమిటీ చైర్మన్ పోలంరెడ్డి విజయ, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డి, ఈఓ రమణా రెడ్డి ల ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేదపండితులు అయిన కర్నూలు జిల్లా నంద్యాల నందుల మఠం నకు చెందిన శశిభూషణ సిద్ధాంతి బృందం వేదమంత్రోచ్చరణలతో హోమం నిర్వహించారు. హోమాన్ని భక్తి శ్రద్ధలతో , శాస్త్రోక్తకంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ లోకకల్యాణం కోసం హోమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి ఆశీర్వాదాలుతో ప్రజలందరూ సుఖ సంతోషాలుతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.స్వామి అమ్మవార్లకు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలుభద్రకాళీ సమేత వీరభద్రులకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో శ్రీకాంత్ రెడ్డిని సత్కరించారు.మాడ వీధులు నిర్మాణం కావడం హర్షదాయకం... వీరభద్ర స్వామి ఆలయానికి మాడ వీధుల నిర్మాణాలు పూర్తి కావడం హర్షదాయకమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆలయంలోని అభివృద్ధి పనులును శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గిరీష సతీమణి స్నేహశ్రీ ,జిల్లా దేవాదాయ శాఖాధికారి విశ్వనాథ్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పబ్బిశెట్టి సురేష్,రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, సుగవాసి శ్యామ్,సాయి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సంజీవ రెడ్డి, సర్పంచ్ జనార్దన్ రెడ్డి,శ్రీధర్,సుకుమార్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సురేష్, నాగభూషణం, రత్నశేఖర్ రెడ్డి, మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా బీఎన్ఐ ఏపీ నెట్వర్కింగ్ కాన్క్లేవ్

- వివిధ రంగాల ప్రముఖులతో పాటు, 1500 మంది ప్రతినిధుల హాజరు

- వాణిజ్యవేత్తలకు స్ఫూర్తిదాయకంగా అన్నాదురై ప్రసంగం

- నెట్వర్కింగ్ సదస్సు లక్ష్యం నెరవేరిందన్న బీఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్

గాంధీనగర్, ఫిబ్రవరి 20 ,(మనం న్యూస్): వ్యాపారవేత్తల నడుమ స్నేహ బంధాన్ని నెలకొల్పి, పరస్పర వ్యాపారాభివృద్ధి దిశగా అడుగులేసే లక్ష్యంతో, బీఎన్ఐ విజయవాడ చాప్టర్ నిర్వహించిన ఏపీ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ విజయవంతంగా జరిగింది. నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ నందు ఆదివారం జరిగిన ఈ సదస్సులో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు, 1500 మంది వాణిజ్య ప్రతినిధులు పాల్గొన్నారు. వ్యాపారాన్ని విజయవంతంగా నిర్వహించడం, అవకాశాలను సృష్టించుకోవడం, వ్యాపార విస్తరణ తదితర అంశాల గురించి నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రతినిధులు ఆసక్తిగా పాల్గొన్నారు. ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ అన్నాదురై ప్రసంగం సదస్సుకు ప్రధాన

ఆకర్షణగా నిలిచింది. వినియోగదారుల సేవలు, వ్యాపార నిర్వహణలో నూతన విధానాల గురించి ఆయన చేసిన ప్రసంగం వాణిజ్యవేత్తలకు స్ఫూర్తినిచ్చింది. అంకితభావంతో కృషి చేస్తూ, వినూత్న విధానాలను అవలంభించడం ద్వారా వ్యాపారంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నాదురై ఉద్బోధి ంచారు. వ్యాపారుల మధ్య అనుబంధం బలపడితే, వ్యాపారంలో ఎదురయ్యే సవాళ్లను సులువుగా అధిగమించగలుగుతారని అన్నాదురై వివరించారు. బీఎన్ఐ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జై దేశాయ్, విశాల్ దేశాయ్ మీడియాతో మాట్లాడుతూ.. పరస్పర సహకారంతో వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించామని, ఈ కాన్క్లేవ్ విజయవంతం కావడంతో తమ లక్ష్యం నెరవేరిందని అన్నారు. సదస్సు ద్వారా ఆరంభమైన అనుబంధాలను కొనసాగించేందుకు వీలుగా ప్రత్యేకమైన మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రతినిధులందరినీ అనుసంధానించామని తెలియజేశారు. బీఎన్ఐ ఏపీ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ టైటిల్ స్పాన్సరుగా బీజ్ నెట్వర్క్, కో-స్పాన్సరుగా సారక్స్ మీడియా, అసోసియేట్ స్పాన్సరుగా లెన్ ట్రీ వ్యవహరించారని వివరించారు. సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వారందరికీ జై దేశాయ్, విశాల్ దేశాయ్ ధన్యవాదాలు తెలిపారు. బీఎన్ఐ ఏపీ నెట్వర్కింగ్ కాన్క్లేవ్ చైర్మన్ త్రినాథ్ నండూరి, కన్వీనర్ యడ్ల పార్థసారధి, కోర్ కమిటీ సభ్యుడు తిరుమల కుటుంబరావు తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

రాజమండ్రిలో మెప్మా బజార్లు

రాజమండ్రి, ఫిబ్రవరి 20:(మనం న్యూస్)వాణిజ్యపరంగా ఎంతో పేరుగాంచిన రాజమహేంద్రవరం నగరంలో 'మెప్మా బజార్లు' ఏర్పాటు చేయాలనే యోచనలో ఉన్నట్టు వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి మహిళల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకునేందుకు స్థానిక 47వ వార్డు టీవీ రోడ్డులో మహిళలతో ఎంపీ భరత్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయవలసిన అవసరం ఉందన్నారు. మహిళల ఆర్థిక చైతన్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. అదే విధంగా ఎవరైనా స్వశక్తితో వ్యాపారాలు నిర్వహించుకోవాలనే ఆసక్తి ఉంటే అటువంటి వారికి బ్యాంకులు కూడా తగిన రుణమిచ్చి సహకరిస్తున్నాయని తెలిపారు. డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాన్ని జగనన్న మాఫీ చేస్తున్న విషయం తెలిసిందే కదా అన్నారు. రాష్ట్రంలో సుమారు 80 లక్షల

మంది అక్కా చెల్లెళ్ళు తీసుకున్న రూ.25 వేల కోట్లను మాఫీ చేసే బాధ్యతను సీఎం జగన్ తన భుజస్కంధాలపై పెట్టుకుని దఫదఫాలుగా బ్యాంకులకు చెల్లిస్తున్నారని తెలిపారు. ఇప్పటికి రెండు విడతలు చెల్లించగా మూడవ విడతగా మరో 6,500 కోట్లు మాఫీ చేశారన్నారు. మన రాజమండ్రి నగరంలో 128 గ్రూప్ సభ్యులు దీనివల్ల లబ్ధి పొందుతున్నారని ఎంపీ భరత్ తెలిపారు. అయితే మహిళల ఆర్థిక చైతన్యానికి మరో అడుగు ముందుకు వేసి రాజమండ్రి నగరంలో పలు ప్రధాన సెంటర్లలో మెప్మా బజార్లను ఏర్పాటు చేసి, మహిళలు తయారు చేసిన తినుబండారాలు, వివిధ రకాల ఉత్పత్తులను విక్రయించాలనేది ఈ మెప్మా బజారు లక్ష్యమన్నారు. వారు తయారు చేసిన ఉత్పత్తులను స్వయంగా మహిళలే విక్రయించేలా ఈ బజార్లు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలు తమ స్వశక్తిపై ఆధారపడి పది మందికీ ఆదర్శంగా నిలవాలన్నదే నా లక్ష్యం అన్నారు.

గత ఎన్నికలలో చేసిన పొరపాటు మరోమారు చేయకుండా రాజమండ్రిలో వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. టీడీపీ ఎమ్మెల్యే ఉన్నారు.. ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. ప్రభుత్వపరంగా తామే రాజమండ్రిలో అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి, పార్టీకి, నాకూ మీ అందరి ఆశీస్సులు, మద్దతు కావాలని ఎంపీ భరత్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, మజ్జి అప్పారావు, పోలు విజయలక్ష్మి, చోడిశెట్టి సత్యవాణి, తిరగాటి దుర్గ, గుడాల ప్రసాద్, గుడాల ఆదిలక్ష్మి, ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పసుపుకు కనీస మద్దతు ధర కరువు?

డుంబ్రిగుడ,ఫిబ్రవరి 20, మనం న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనులు సాగు చేస్తున్న పసుపు పంటకు కనీస మద్దతు ధర పలకడం లేదు. దీంతో గిరిజన రైతులు చాలా నష్టపోతున్నారు. పసుపు పంట సాగు చేసేందుకు చెమటోడ్చి ఎంతో కష్టపడి తయారు చేసి సమీప వారపు సంతలకు అమ్మకానికి తీసుకు వెళితే అక్కడ వ్యాపారులు వారు నిర్ణయించిన ధరలకే మరో గత్యంతరం లేక విక్రయం చేస్తున్నారు. కిలో రూ. 40 నుంచి రూ. 50 మాత్రమే దళారీ వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో గిరిజన రైతులు చాలా నష్ట పోతున్నామని కనీసం కిలో రూ. 100లు కూడా ధర లేకపోవడంతో సాగు చేసేందుకు పెట్టిన పెట్టుబడి డబ్బులు కూడా చేతికి రాక తీవ్రంగా నష్టపోతున్నమని 'మనం న్యూస్' ముందు వాపోయారు. పసుపు పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించి గిరిజన ప్రాంతంలో ఐటిడిఎ ద్వారా లేదా గిరిజన సహకార సంస్థ (జిసిసి) ద్వారా కొనుగోలు చేసి గిరిజన పసుపు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ముమ్మిడివరంలో 15 ఆర్‌బికేలలో సామూహిక ఎలుకలు నిర్మూలన కార్యక్రమం

ముమ్మిడివరం ఫిబ్రవరి 20 మనం న్యూస్ సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం ముమ్మిడివరం మండలం లోని 15 రైతు భరోసా కేంద్రాలలో సోమవారం నిర్వహించబడినదని ముమ్మిడివరం వ్యవసాయ అధికారి ఎస్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. అనాతవరం 1,2 రైతు భరోసా కేంద్రాలపరిధిలో నిర్వహించిన కార్యక్రమం నకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమిషనరేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రైతు భరోసా కేంద్రాలు వారు డి వెంకటేశ్వర్లు పరిశీలకులు గా పాల్గొన్నారు.సామూహిక ఎలుకల నివారణకు పథకం అమలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు .రైతులకు ఉచితంగా ఎలుకల మందు బ్రోమో డియోలిన్ అనే విషపు ఎర ను తయారు చేయు విధానం రైతులకు తెలియజేసి మందును రైతులకు పంపిణీ చేయడం మైనది. ఎం .వి .రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులు అందరూ సామూహిక ము గా ఎలుకలు నివారణ పాటించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎస్ ప్రశాంత్ కుమార్ మండల గ్రామ ఉద్యాన సహాయకురాలు డి మహిత,గ్రామ వ్యవసాయ సహాయకూరాలు ఎం ప్రీతీ రైతులు పాల్గొన్నారు

ఘనంగా అన్నదేవరపేట ఆర్‌సిఎం వజ్రోత్సవ వేడుకలు

తాళ్లపూడి, 20 ఫిబ్రవరి (మనం న్యూస్) అన్నదేవరపేట లో ఆర్.సి.ఎం చర్చి లో ఘనంగా వజ్రోత్సవ వేడుక జరిగింది. పురాతనమైన చర్చి ని 13 లక్షల రూపాయల భక్తుల విరాళాలతో ఆధునీకరణ చేసి పునః ప్రారంభించారు. ఏలూరు పీఠాధిపతులు పాలిమేర జయరావు విచ్చేసి దివ్యబలిపూజలు నిర్వహించారు. అన్నదేవరపేట వచ్చిన బిషప్ కు ఈ ప్రాంత చుట్టు పక్కల మండలా ల్లోని ఫాథర్ లు తో పాటు అన్నదేవరపేట విచార కర్త డి.ఏలీషా, సంఘ పెద్దలు ఘన స్వాగతం పలుకుతూ ఆర్సిఎం దేవాలయ ప్రాంగణానికి తీసుకు వచ్చారు. ఎంతో ఘనం గా జరిగిన ఈ కార్యక్రమం లో రెవ. ఫా.బి.వి.ప్రసాద్, రెవ. ఫా.కె కళ్యాణ్ కుమార్, రెవ. ఫా.అమృతరాజ్, రెవ. ఫా.బర్డ్ లొమీయా, రెవ. ఫా. మోజెస్ తదితరులు పాల్గొన్నారు. సంఘస్థులు ప్రభాకర్ రాజూ, తాడేపల్లి రాజు, గోళ్ళ బుల్లియ్య తదితరులు ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించారు.

జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం వినతి

తాళ్లపూడి, 20 ఫిబ్రవరి (మనం న్యూస్) తూర్పుగోదావరిజిల్లా కొవ్వూరు నియోజకవర్గం నుండి జనసేన తరుపున ఎం ఎల్ ఏ అభ్యర్థిత్వం ఆశిస్తూ కొప్పాక విజయ్ కుమార్ పార్టీ పి ఎ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను కలిశారు. హైదరాబాద్ లోని పార్టీ సెంట్రల్ ఆఫీస్ లో మనోహర్ ని కలిసిన విజయ్ కుమార్ కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామానికి చెందిన తనకు మూడు మండలాల్లో బంధుగణం ఉందని, స్థానికుడైన తనకు జనసేన నుండి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లడుతూ పార్టీ లో మొదటి నుండి కష్టపడి పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. విజయ్ కుమార్ వెంట పలువురు జనసైనికులు నాదెండ్ల ను కలిసిన వారిలో ఉన్నారు.

పశ్చిమ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కౌరు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్

కవురుకు మంత్రి పదవి అవకాశం?

పాలకొల్లు, ఫిబ్రవరి 20, మనం ప్రతినిధి:పశ్చిమగోదావరి భీమవరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా జడ్పీ చైర్మన్ కౌర్ శ్రీనివాస్, ఎం ఎస్ ఎం ఈ చైర్మన్, వంక రవీంద్రనాథ్ లను అధిష్టానం ప్రకటించింది. స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ లుగా పోటీలు చేయవలసింది. మార్చి 13 ఎన్నికలు జరుగునున్నాయి.16 న ఫలితాలు ప్రకటిస్తారు.కౌరు శ్రీనివాస్ చెట్టి బలిజ సామాజిక వర్గానికి చెందినవారు కాగా, వంకా రవీంద్రనాథ్ కాపు సామాజిక వర్గానికి చెందినవారు.మంత్రివర్గంలోని తీసుకోవడానికి కౌరికి ఎమ్మెల్సీఅవకాశం:కౌరు శ్రీనివాసుని రాబోయే కాలంలో మంత్రివర్గంలోకి తీసుకోవడానికి ఎమ్మెల్సీ అభ్యర్థి గా అవకాశం ఇచ్చి ఉండవచ్చు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. పాలకొల్లు నియోజకవర్గం టిడిపి కంచుకోట కావడంతో ఇక్కడ ఏదో విధంగా పాగ వేయాలని వ్యూహంతో కవురు శ్రీనివాస్ కి మంత్రి పదవి ఇచ్చి పావులు కదిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కౌరు శ్రీనివాస్ శెట్టిబలిజ సామాజిక వర్గం కావడంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు ఎవరూ కూడా పోటీ చేయకుండా చెక్ పెట్టడానికి కౌరుకి ఎమ్మెల్సీగా పోటీలో వైసిపి అధిష్టానం దింపినట్లు కూడా తెలిసింది. కాగా కౌరు శ్రీనివాస్ జడ్పీ చైర్మన్ పదవి, జడ్పిటిసి పదవి కి రాజీనామా చేయించిన తర్వాత ఎవరికి అవకాశం ఇస్తారు అనేది వేచి చూడాల్సి ఉంది.

అమరలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

సిద్దవటం, పిబ్రవరి 20, మనం న్యూస్: మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీ అమరలింగేశ్వర స్వామివారిని ఇంగ్లీషు కాలమానం ప్రకారం పిబ్రవరి 20వ తేదీకి అనగా సోమవారం నాటికి స్వామివారిని ప్రతిష్ఠించి మూడు సంవత్సరాల కాలం పూర్తి అయిన సందర్భంగా స్వామివారికి 108 కలశాలతో శుద్ధజలాభిషేకం సుగంధ ద్రవ్యాల జలం (పన్నీరు విభూతి గంధం పసుపు కుంకుమ మారేడు పారిజాతాలతో) అభిషేకాలు చేసి పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలతో అలంకరించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు అదేవిధంగా నూతనంగా ప్రతిష్ఠించిన మంగళ గౌరి అమ్మవారికి మండలం (41)రోజుల అభిషేకాలలో భాగంగా పూజలు అర్చనలు నిర్వహించారు ఈ అభిషేకాలు మార్చి 29వ తేదీ వరకు ప్రతిరోజూ నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు,తండ్రి రామస్వామి

అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

జగ్గంపేట ఫిబ్రవరి 20 (మనం న్యూస్). కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా పర్యటన 15, 16 తేదీలలో సవ్యంగా సాగింది. ఆ పర్యటనకు వస్తున్న జన స్పందన చూసి ఓర్వలేక పోలీసులు సహాయంతో పర్యటన అడ్డుకోవడం ఈ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు దర్శనమని అన్నారు. ఎక్కడో కొద్ది మందిపైనే కేసులు పెట్టడం కాదు వేలాదిమంది ఆ పర్యటనకు వచ్చారని ఈ ప్రభుత్వనికీ నిజంగా దమ్ముంటే అందరిమీద కేసులు పెట్టండని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఒక పత్రిక సమావేశం నిర్వహించి నన్ను జగ్గంపేట సీటు ప్రకటించుకోమని అన్నాడని కానీ అప్పటికే చంద్రబాబు ప్రజల సమక్షంలో నాకు జగ్గంపేట సీటు ప్రకటించారని నీ పరిస్థితి ఏంటో అర్థం అవ్వట్లేదు అని జ్యోతులు చంటిబాబును పరోక్షంగా విమర్శించారు. జగ్గంపేట ఎమ్మెల్యే టికెట్ కు మీ పార్టీ తరపున అనేకమంది పోటీ పడుతున్నారని ముందు నువ్వు టిక్కెట్ కోసం చూసుకొమ ని ఆయన అన్నారు. 1991 లో నేను సొసైటీ ప్రెసిడెంట్ గా ఉండేవాడిని

అప్పుడు నాకు టిడిపి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో ఆ పదవి జ్యోతుల రామస్వామికి ఇచ్చామని ఆ సొసైటీ పదవి అడ్డుపెట్టుకుని 54 ఎకరాలు భూములు కొన్నాడని 90 లక్షల రూపాయలు గోల్ మాల్ చేశాడని అన్నారు. బినామీ పేర్లతో మామిడాడ సొసైటీలో లోన్లు తెచ్చాడని ఇప్పటికే అనేకమంది తమ డబ్బుల కోసం ఇంటి చుట్టూ తిరుగుతూ ఉంటారని తెలియజేశారు. ఇంకా జగ్గంపేట ఎమ్మెల్యే చంటిబాబు గండే పల్లి మండలం రామేశ్వరం పేట లో గల గుల్లమెట్ట కొండను 154 ఎకరాల ఎర్ర మట్టి తోలుకుని ఎకరాకు పది లక్షలు చొప్పున ఆయన అనుచరుగణం దోచుకున్నారని వీటిపై నీకు దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయ మని ఆయన డిమాండ్ చేశారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో నీవు నియోజకవర్గం అభివృద్ధి కోసంఏంచేసావు. కిర్లంపూడి లో డిగ్రీ కళాశాల నేను సాధించితెస్తే ప్రారంభిచలేకపోయావు. మల్లవరం ఎత్తిపోతల ప థకంనిర్వీర్యం చే సావు అంతేకా దు నువ్వు ముఖాముఖి చర్చికి వస్తానని డిమాండ్ చేసావ్ దానికి కూడా నేను సిద్ధమేని జ్యోతుల నెహ్రూ సవాలు చేశారు. ఇదే విధంగా ప్రతి వారం ఎమ్మెల్యే అవినీతిపై సీరియల్ గా మీడియా ముందుకు వస్తానని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కోర్పు సాయి తేజ, అడపా భరత్ కుమార్, చదరం చంటిబాబు, కన్నబాబు, మంగ రౌతు రామకృష్ణ, జీను మణి బాబు, వీరం రెడ్డి కాశి బాబు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, జంపన సీతారామ చంద్ర వర్మ, పిలా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సహాయం

తాళ్లపూడి, 20 ఫిబ్రవరి (మనం న్యూస్) అగ్ని ప్రమాదం లో సర్వస్వం కోల్పోయిన బాధితులకు తూర్పుగోదావరి జిల్లా ఎం ఈ ఎఫ్ ఫెడరేషన్ ఆర్థిక సాయం అందించింది. 4 రోజుల క్రితం నల్లజర్ల మండలంలోని పోతవరం శివారు కృష్ణయ్య గూడెం నందు నివసిస్తున్న జొన్నకుటి గంగ కు చెందిన తాటాకు ఇల్లుకి అగ్నిప్రమాదం సంభవించి పూర్తిగా దగ్ధమైంది. కుటుంబం నిరాశ్రయులు అయ్యారు. వారికి తూర్పుగోదావరి జిల్లా ఎం ఈ ఎఫ్ ఫెడరేషన్ సభ్యులు స్పందించి ఆదివారం 15000/-రూపాయలు ఆర్థికసాయం అందచేసినట్లు ఎం ఈ ఎఫ్ నాయకులు కొడమంచిలి సత్యనారాయణ తెలిపారు. అంతే కాకుండా ఎం ఈ ఎఫ్ ఫెడరేషన్ ద్వారా గతంలో పైడిమెట్ట గ్రామంలో బాలుడు దర్షిత్ కి 20000/- రూపాయలు, దేవరపల్లి

మండలం కృష్ణంపాలెం గ్రామంలో రోడ్ ప్రమాదానికి గురై ఉన్నా 8 వ తరగతి విద్యార్థి రాపాక ఝాన్సీ కి వైద్య ఖర్చుల నిమిత్తం 20000/- రూపాయలు అలాగే కొయ్యలగూడెం మండలంలోని బోడి గూడెం నకు చెందిన కాంట్రాక్ట్ ఆూ పూలపల్లి దుర్గా ప్రశాంతి కి రోడ్ ప్రమాదంలో 2 కాళ్ళు కోల్పోయింది ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం 20000/- రూపాయలు చాగల్లు గ్రామానికి చెందిన బొల్లిపో లక్ష్మీ కేన్సర్ వ్యాధి బాధితురాలు వారి వైద్య ఖర్చుల నిమిత్తం.5000/- రూపాయలు అందించడం జరిగింది అని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమలు గత 3 నెలలలో తూర్పుగోదావరి జిల్లా ఎం ఈ ఎఫ్ సభ్యులు ద్వారా చేయటం జరిగింది అని నాయకులు తెలియచేసారు. ఈ ఎం ఈ ఎఫ్ ఫెడరేషన్ లో సభ్యులు బొల్లిపో మధు శేఖర్ ,గేల్లా రాజు , మెరిపో జలమయ్య, జొన్నకుటి ప్రసాద్ , నేకూరి సల్మాన్ రాజు మరియు గోపాలపురం, చాగల్లు, దేవరపల్లి, తాళ్లపూడి, కొవ్వూరు, నిడదవోలు మండలంలోని ఎంప్లాయిస్ ఉన్నారు.

సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ క్లీనిక్ (ఎస్ఎల్ఐ) ప్రారంభం

గాంధీనగర్, ఫిబ్రవరి 20,(మనం న్యూస్) పెరుగుతున్న కాలేయ వ్యాధిని దృష్టిలో పెట్టుకుని ప్రజల వద్దకే సూపర్ స్పెషాలిటీ క్లీనిక్కు ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మంత్రి టి.జి.వెంకటేష్ అన్నారు. ప్రఖ్యాతి గాంచిన లివర్ వైద్య నిపుణుడు ప్రొఫెసర్ డాక్టర్ టామ్ చెరియన్ నేతృత్వంలో కర్నూలులోని వీఆర్ హాస్పటల్లో ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ క్లీనిక్కు టి.జి.వెంకటేష్ ఆదివారం నాడు ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చాలామంది కాలేయ వ్యాధితో బాధపడుతూ సరైన వైద్యం అందక తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో డాక్టర్ టామ్ చెరియన్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యేక క్లీనిక్ అందుబాటులో ఉండడం వల్ల వ్యాధి యొక్క లక్షణాలను వెంటనే గుర్తించి తక్షణమే చికిత్స చేయడం ఫలితంగా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉండదన్నారు. లండన్లోని కింగ్స్ కాలేజ్లో 17 సంవత్సరాలుగా కాలేయ చికిత్సలో అనుభవం పొందిన మరియు 400కుపైగా కాలేయ మార్పిడిలు చేసిన ప్రొఫెసర్ చెరియన్ కర్నూలులో కాలేయ వ్యాధికి ప్రత్యేక క్లీనిక్ ఏర్పాటు చేయడం ఇక్కడి ప్రజలకు ఎంతో శ్రేయస్కరమని టి.జి.వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ డాక్టర్ టామ్ చెరియన్ మాట్లాడుతూ, దేశంలో కాలేయ వ్యాధికి కారణమైన నాన్ ఆల్కాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకి పెరగడంతో ఇటువంటి ప్రత్యేక కాలేయ వ్యాధి క్లీనిక్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్లీనిక్ అందుబాటులో ఉండడం కారణంగా నాన్ ఆల్కాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధితో బాధపడుతున్న వారికి వెంటనే చికిత్స అందించడం వీలవుతుందన్నారు. సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్లో అత్యంత అనుభవం గల వైద్యులు ఉన్నారని చెప్పుకోవడానికి తాము గర్వపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా వీఆర్ హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వాసురెడ్డి కర్నులు పట్టణ ప్రజలకి కాలేయ వ్యాధిలో ప్రఖ్యాతి గాంచిన వైద్య నిపుణులు ప్రొఫెసర్ టామ్ చెరియన్ క్లీనిక్ ఏర్పాటు చేయడం వల్ల ప్రాథమిక స్థాయిలోనే చికిత్స చేయడం వీలవుతుందని తెలిపారు. డైరెక్టర్ డాక్టర్ వినూషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రవిబాబు ఎమ్మెల్సీగా నియామకం

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 20, మనం న్యూస్: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబుకు గవర్నర్ కోటతో అధికారిక ఎమ్మెల్సీగా నియామకం చేయడం పట్ల డుంబ్రిగుడ మండల కేంద్రంలో సోమవారం వైసిపి నాయకులు, అభిమానులు పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా బాణసంచలు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఒకరినొకరు నోటి తీపిని పంచుకుంటూ ఇక్కడి కేంద్రంలోని వివిధ కిరాణా షాపుల యజమానులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ బురిడి కొములు నాయుడు, వైయస్సార్ ట్రస్ట్ స్టేట్ చైర్మన్ కమ్మిడి నిర్మల, ఆ పార్టీ సీనియర్ నాయకులు తంగుల రామదాసు, హరి బారికి రామనాయుడు, గంపరాయి మహంతి, దళపతి తుమ్మనాడ్, పాంగి పరశురాం, పి అశోక్ కుమార్, కమ్మిడి చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థి గెలుపుకై అరకులో ప్రచారం

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 20, మనం న్యూస్:ఉత్తరాంధ్రపట్టభద్రుల (పిడిఎఫ్)అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమప్రభను గెలిపించాలని కోరుతూ మండలంలోని అరకు సంత బయలు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం గిరిజన సంఘం నాయకులు కరపత్రాలను పంచుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాగిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి సూర్యనారాయణ మాట్లాడుతూఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధిమెరు గైన విద్య, వైద్యం, ఉపాధి,ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మికపెన్షనర్ల సమస్యలు పరిష్కరంకోసం నిరంతరం చట్టసభల్లో మన్య ప్రాంత ప్రజలవాణీనివినిపించే గొంతును వినిపించే పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని ఉత్తరాంధ్ర విద్యావంతులకు కోరారు. అలాగే 250కుపైగాప్రజాసంఘాలు బలపర్చిన అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమప్రభను అత్యధికఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపి న్యాయం చేయండి

అనకాపల్లి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): స్పందన కార్యక్రమంలో విన్నవించే ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. స్పందనకు వచ్చిన ఫిర్యాదుల్లో ముఖ్యంగా ఆస్థి తగాదాలు, కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ సూచించారు.

నీతికథలు - వైజ్ఞానిక పుస్తకాలు పంపిణీ

రెడ్డిగూడెం, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): రెడ్డిగూడెం సిఎస్ఐ చర్చి ఆవరణంలో నీతి కథలు వైజ్ఞానిక పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. చిరిగిన చొక్కానైనా వేసుకో కానీ మంచి పుస్తకం కొనుక్కో అనే కందుకూరి వీరేశలింగం పంతులు సూక్తి ని అనుసరించి సిఎస్ఐ పాఠశాల రిటైర్డ్ టీచర్ బి. ఝాన్సీనీనా - శాంసన్ కుమార్ దంపతుల ద్వారా చిన్నారులకు పంపిన నీతి కథల పుస్తకాలు మరియు జనరల్ నాలెడ్జి పుస్తకాలను ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీనీనా కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి, మల్లాది వెంకటరత్నం, అరుణ్ కుమార్ చాట్ల పాల్గొన్నారు

పిఎండిఎస్‌తో భూమి సారవంతం

రెడ్డిగూడెం, ఫిబ్రవరి 20, (మనం న్యూస్):రెడ్డిగూడెం మండల కేంద్రంలో రైతు భరోసా కేంద్రం దగ్గర ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రతి సోమవారం అమ్మడం జరుగుతుందని మాస్టర్ ట్రైనర్ సిహెచ్ రాణి తెలిపారు. ఈ సందర్భంగా పిఎండిఎస్ పై రైతులకు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. పిఎండిఎస్ వేయడం వల్ల భూమి సారవంతం అవుతుందని మండల అభివృద్ధి అధికారి సురేష్ వెల్లడించారు. సూర్యరశ్మి నేరుగా భూమి పై పడటం వలన భూమిలో ఉన్నటువంటి సూక్ష్మజీవులు చనిపోతాయి. నవధాన్యాలతో పాటు పలు రకాల విత్తనాలు వేసి భూమిని కప్పి ఉంచడం ద్వారా భూమిలోని సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయి. రైతులు భూమిని ఖాళీగా ఉంచకుండా పీ ఎం డి ఎస్ వేయాలని ఆయన కోరారు. పిచ్చుక గూళ్ళు రైతు నేస్తాలు ప్రకృతి వ్యవసాయం తో ఆరోగ్యానికి సోపానం రసాయన వ్యవసాయం వద్దు ప్రకృతి వ్యవసాయం ముద్దు అని నినదించారు .ఈ కార్యక్రమంలో మండల యాంకర్ శ్రీనివాసరావు పిఆర్పి ఏసమ్మ ఐసిఆర్ పిలు, ఐబి వాలంటీర్లు పాల్గొన్నారు.

పోడూరు ఎస్ఐగా ఎం.లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరణ

పోడూరు ఫిబ్రవరి 20 మనం న్యూస్ : పోడూరు మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఎం. లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరించారు.కాగా ఇంతకుముందు ఎస్ఐగా పని చేసిన వై.నాగలక్ష్మి నెల రోజులు వైద్య సెలవులు తీసుకున్నారు. దీంతో స్పెషల్ బ్రాంచ్ నుంచి ఎస్సీ ఉత్తర్వుల ప్రకారం తాత్కాలిక బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు,ఈ సందర్భంగా సిబ్బంది అయన కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బీసీ, ఎస్సీల, ఎస్టీల సామాజిక న్యాయ సామ్రాట్ వైయస్ జగన్

- జిల్లా అధికార ప్రతినిధి బడుగు బాలాజీగౌడ్

ఉండి, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : బీసీ, ఎస్సీ , ఎస్టీల సామాజిక న్యాయం చేయడంలో చిత్తశుద్ధిని మరోసారి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరూపించుకున్నారని వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బడుగు బాలాజీగౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 18 ఎమ్మెల్సీ స్థానాలకు బీసీ 11, ఎస్సీ 2, ఎస్టీలకు 1, స్థానాలు 77 శాతం ఇచ్చారని కొనియా డారు. రాబోయే రోజుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లందరం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకుంటామని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం అందిస్తామని స్పష్టం చేశారు.

జిల్లా కార్యవర్గంలో గొలకోటి గాంధీ

కాట్రేనికోన, ఫిబ్రవరి 20, మనం న్యూస్: కాట్రేనికోన యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్స్ సర్వీస్ అసోసి యేషన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన కార్యవర్గాన్ని అమలాపురంలో ఎన్నుకోవడం జరిగింది నూతన కార్యవర్గంలో కాట్రేనికోన మండలం నడవపల్లి గ్రామ సచివాల యం పశుసంవర్ధక శాఖ సహాయకులు గొలకోటి గాంధీ కోశాధికారి పదవికి ఎంపికైనట్లు ఆయన తెలియజేశారు. జిల్లా కార్యవర్గంలో గాంధీకి చోట్ల లభించడం పట్ల చెయ్యేరు పశువైద్యాధికారి ఏ రమేష్ కుమార్ మండలంలోని పశుసంవర్ధక శాఖ సహాయకులు సచివాలయ ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు

స్పందన అర్జీలు వేగంగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 20 (మనం న్యూస్): ప్రతివారం స్పందనకు వచ్చే దరఖాస్తులు ఫిర్యాదులను మరింత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి జిల్లా రెవెన్యూ అధికారికి వెంకటరమణ అర్జీలను స్వీకరించారు. డిఆర్ఓ దివ్యాంగుల వద్దకు వెళ్లి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు స్పందనకు 159 అర్జీలు వచ్చాయి.

సోమేశ్వర స్వామి ఆలయం హుండీ లెక్కింపు

కె గంగవరం, ఫిబ్రవరి 20, మనం న్యూస్: కె గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి వారి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మూడు రోజులు మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా దర్శనంటికెట్స్,పూజాటికెట్స్, అభిషేకం టికెట్స్ అమ్మకం,హుండీల ప్రసాదాల విక్రయం ద్వారా మొత్తం 12,70,070 రూపాయలు ఆదాయం లభించిందని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ ఆలయ ఈఓ రామలింగేశ్వర రావు గ్రామ ఆలయ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వీరభద్రరావు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు .

23న మండలంలోని గృహ సారథులకు, సచివాలయకన్వీనర్ లకు సమావేశం ఏర్పాటు

- వైఎస్ఆర్సీపీ మడలాధ్యక్షుడు బి. లక్ష్మణ్ '

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 20, (మనం న్యూస్): ఈ నెల 23 న అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు మరియు పాడేరు శాసన సభ్యురాలు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు గృహ సారథులు మరియు సచివాలయం కన్వీనర్లు తో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగిందని జి కే వీధి వై సీ పీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో ఉన్న ఎంపీపీ, జెడ్పీటీసీ ,వైస్ ఎంపీపీలు ,సర్పంచులు ,ఎంపీటీసీలు ,డైరెక్టర్ అలాగే కొత్తగా నియమించిన గృహ సారథులు మరియు సచివాలయం కన్వీనర్లు తప్పకుండా 18 గ్రామ సచివాలయం నుంచి హాజరు కావాలని కోరారు ఆ రోజు ముఖ్య అతిథిగా అల్లూరి సీతారామ రాజు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షురాలు ఎమ్మెల్యే శ్రీమతి ₹కొట్టగుల్లి భాగ్యలక్ష్మి₹ హాజరవు తున్నారని తెలిపారు.

కేసులకు భయపడే ప్రసక్తే లేదు

- నాపై 15కేసులు ఉన్నాయి
- తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక రోజుకు ఒకటి చొప్పున కొట్టి వేయించుకుందాం
- నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొనండి
- తాడిమర్రి టీడీపీ నేతలకు పరిటాల శ్రీరామ్ పిలుపు

ధర్మవరం, ఫిబ్రవరి 20, మనం న్యూస్: అధికార పార్టీ నాయకులు తమపై బనాయిస్తున్న అక్రమ కేసులకు ఎవరూ భయపడేది లేదని ధర్మవరం నియోజకవర్గ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం అయన నియోజకవర్గం పరిధిలోని తాడిమర్రిలో పర్యటించారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో పార్టీ అభివృద్ధి గురించి చర్చించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తాను ధర్మవరం ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి ఇప్పటివరకూ 15కేసులు పెట్టారన్నారు. ఇంకా 15కేసులు పెట్టినా తాను భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఇలాంటి కేసులను రోజుకు ఒకటి చొప్పున కొట్టివేస్తారన్న ధీమాను శ్రీరామ్ వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా ఈ ప్రభుత్వాన్ని ఎదుర్కొవాల్సిన అవసరం ఉందని అయన పిలుపునిచ్చారు. శ్రీరామ్ ముందుగా గూగూడు కుళ్లాయిస్వామిని దర్శించుకున్నారు. దేవాలయ పాలకవర్గం వారు ఆలయ మర్యాదలతో శ్రీరామ్ కు స్వాగతం పలికారు. అయన శింగనమల నియోజకవర్గ టూమెన్ కమిటీ సభ్యులతో కలసి కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరువాత తాడిమర్రి మండలంలోని రామాపురం, కునుకుంట్ల, చిల్ల కొండాయపల్లి, పిన్నదరి, నిడిగల్లు పంచాయతీల్లో పర్యటించారు. అక్కడ నాయకులతో సమావేశమై నారా లోకేష్ పాదయాత్రపై చర్చించారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర వచ్చే నెలలో జిల్లాకు చేరుకుంటుందన్నారు. ధర్మవరం నియోజక వర్గంలో సాగే నారా లోకేష్ యాత్రను విజయవంతం చేయాలని శ్రీరామ్ పిలుపు నిచ్చారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలో రానంత జనం తరలివచ్చి.. నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొనేలా నాయకులు సిద్ధం కావాలన్నారు. నియోజక వర్గంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను లోకేష్ దృష్టి తీసుకు వెళ్లాల న్నారు. రాబోవు కాలంలో టీడీపీ అధికారంలోకి వచ్చాక అవి తొందరగా పరిష్కారం అవుతాయాన్నారు. అలాగే వై సి పి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న బాధలు లోకేష్ దృష్టికి తీసుకెళ్తే.. రానున్న రోజుల్లో అలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తారన్నారు. వై సి పి ప్రభుత్వ పాలకులు చురుగ్గా పాల్గొంటున్న టీడీపీ నాయకులను కనుగొని వారిపై కేసులు పెట్టి బెదిరిస్తు న్నారన్నారు. ఇలాంటి వాటికి ఎవరూ భయపడరాద న్నారు. ఇలాంటి కేసులు మనల్ని ఏమీ చేయలేవన్నారు. ధైర్యంగా ప్రతి ఒక్కరూ పాదయాత్రలో పాల్గొనాలని, తాను కార్యకర్తలకు అండగా ఉంటానని శ్రీరామ్ భరోసానిచ్చారు.

భూములు మావి.. నీరు పులివెందులకా?

సీఎం జగన్ కు తన ప్రాంతం పై ప్రేమ ఉంటే ఫర్వాలేదని.. కానీ పక్క ప్రాంతాల వారికి అన్యాయం చేస్తుండడం సరైంది కాదని శ్రీరామ్ అన్నారు. పులివెందులకు నీరు తీసుకెళ్లే కాల్వ కోసం తాడిమర్రి మండలంలో ఎంతో మంది భూములు ఇచ్చారని.. కానీ వారికి నీరు ఇవ్వకుండా పులివెందులకు తీసుకెళ్లడం ఎంత వరకు సమంజసమని అయన ప్రశ్నించారు. ఈ ప్రాంతం లో ఉన్న వారు రైతులు కాదా అని నిలదీశారు. భూములిచ్చిన రైతులకు నీరు ఇవ్వాల్సిందేనని అయన స్పష్టం చేశారు. తాడిమర్రి మండలంలో లక్షలాది రూపాయలు వెచ్చించి పండ్ల తోటలు, వివిధ రకాల తోటలను సాగు చేస్తున్నారని, అలాంటి చోట నీరు ఇవ్వకపోతే.. రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ముందుగా ఈ ప్రాంతంలో భూములు తడిసిన తరువాతనే పులివెందులకు నీళ్లు వెళ్లాలని శ్రీరామ్ అన్నారు.

ఎమ్మెల్సీగా ఎన్నికైన మంగమ్మ

- బోయ,వాల్మీకి ఓటర్లను తమ వైపు తిప్పుకొనె యత్నం చేసిన జగన్
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 7నుండి 8నియోజకవర్గాల గెలుపోటములను శాసించే సత్తా ఉన్న సామాజిక వర్గం

అనంతపురం, ఫిబ్రవరి 20, మనం బ్యూరో: స్థానిక సంస్థల కోటాలో వైసీపీ అభ్యర్థి తరపున ఎమ్మెల్సీగా మంగమ్మను ఎంపిక చేసిన అధిష్టానం బోయ, వాల్మీకుల ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. బీసీల్లో బలమైన సామాజిక వర్గం వాల్మీకి, బోయ కులానికి చెందిన సానిపల్లి మంగమ్మ ను ఉమ్మడి అనం తపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గం నుంచి అధిష్టానం ఎంపిక చేసింది రాష్ట్రంలో ఉమ్మడి అనంతపురం తో పాటు కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలో వాల్మీకులు బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్నారు ముఖ్యంగా అనంత పురం జిల్లాలో ఎటువంటి ఎన్నికలు జరిగినా అభ్యర్థుల విజయ అవకాశాలు శాజించే స్థాయికి వాల్మీకి, బోయలు ఉన్నారు వాస్తవంగా తెలుగు దేశం ఆవిర్భావం నుంచి మెజార్టీ వాల్మీకులు ఆ పార్టీ వెంట నడుస్తున్నారు ఈ క్రమంలో భవిష్యత్తులో వాల్మీకి వర్గాన్ని తమ వైపు తిప్పుకునేందుకు వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం ముందుచూపుతో సానిపల్లి మంగమ్మ ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అలాగే మంగమ్మ కుటుంబానికి రాజకీయ చరిత్ర ఉండడం మరో కలిసొచ్చే అవకాశం గా చెప్పవచ్చు.దివంగత నేత మాజీ ఎంపీ సానిపల్లి గంగాధర్ కు మంగమ్మ భార్య గంగాధర్ పెనుగొండ నియోజ కవర్గం లోని గుట్టూరు సింగల్ విండో అధ్యక్షునిగా రాజకీయ ప్రవేశం చేశారు 1989 నుండి 1991 మరియు 1998 సంవత్సరంలో హిందూపురం పార్లమెంటు మెంబర్ గా (ఎంపీగా) గెలుపొందారు ముందుగా 1989లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎస్ రామచంద్ర రెడ్డి పై విజయం సాధించారు అనంతరం పార్లమెంట్ రద్దు కావడంతో 1991 లో తిరిగి అదే రామచంద్ర రెడ్డి పై మరోసారి విజయం సాధించారు 19 96 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రామచంద్రారెడ్డి పై ఓటమి పాలయ్యారు 1998లో రామచంద్ర రెడ్జి పై మరోసారి ఎంపీగా విజయం సాధించారు 2000 సంవత్సరంలో ఎంపీగా కొనసాగారు 2006లో అనారోగ్యంతో గంగాధర్ కన్నుమూశారు గంగాధర్ కు నలుగురు సోదరులు, నలుగురు కుమారులు ఉన్నారు మాజీ ఎంపీ గంగాధర్ భర్త మృతితో మంగమ్మ రాజకీయ రంగప్రవేశం చేశారు వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావం నుంచి గంగాధర్ భార్య మంగమ్మ వారి కుటుంబం పార్టీలో చురుకుగా పని అన్ని రకాల ఎన్నికలలో అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం సానిపల్లి మంగ మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు బోయ,వాల్మీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జంట హత్యల కేసులో 9 మంది అరెస్ట్

గుంతకల్లు, ఫిబ్రవరి 20, మనం న్యూస్: గుంతకల్ పట్టణంలో ఈ నెల 14న జరిగిన జంట హత్యల కేసులో సోమవారం 9 మందిని రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు ఆస్తి తగాదాలే కారణంగా ఈ హత్యలు జరిగినట్లు పోలీసులు విలేకరుల సమావేశంలో తెలియ జేశారు. వీరిలో భరత సింహారెడ్డి సుగుణ దీపం సుబ్బరాయుడు ఈడిగ ప్రకాష్ గౌడ్ దేవేందర్ రెడ్డి దూదేకుల మాలతి అబ్దుల్లా గోవిందప్ప గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు గత మూడు దశాబ్దాల నుండి ఆస్తి పంపకాల విషయంలో గొడవలు జరుగుతున్నట్టుగా మంతకల్ రెడ్డి కోటిరెడ్డి భాస్కర్ రెడ్డి నీలకంఠారెడ్డి కేశవరెడ్డి లకు విభేదాలు ఉన్నాయని వీరు కోర్టు కేసులు క్రిమినల్ కేసులు పెట్టుకోవడం జరిగిందని వీరిలో మిగతావారు చనిపోగా హేమ కోటిరెడ్డి సుధాకర్ రెడ్డి మాత్రమే మిగిలారు వీరిద్దరి మధ్య తారాస్థాయిలో విభేదాలు ఉండడంతో ఒకరినొకరు చంపుకోవాలనే సుపారీలు ఇచ్చు కున్నారు.

ఇటీవల సుధాకర్ రెడ్డి చనిపోవడంతో హేమ కోటిరెడ్డి టపాసులు కాల్చుకొని సంబరాలు చేసుకున్నట్లు తెలుసు కున్న సుధాకర్ రెడ్డి కొడుకు భరత సింహారెడ్డి పగతో తన బంధువులు, నమ్మకస్తులతో 15 రోజుల నుండి రెక్కీ నిర్వహిస్తూ అదునుచూసి పథకం ప్రకారం హేమ కోటిరెడ్డిని హతమార్చినట్లు తెలిసింది అడ్డువచ్చిన డ్రైవర్ శ్రీనివల్లి కూడా హత్య చేశారు వీరిని సోమవారం నేషనల్ హైవే 44 గుత్తి పట్టణంలో బాట సుంకులమ్మ గుడి దగ్గర నిందితులను అరెస్టు చేశామని వారి నుండి రెండు కార్లు ఒక ద్విచక్ర వాహనము హత్యకు ఉపయోగించిన పిడిబాకు కాల్చేసిన హార్డ్ డిస్క్ బూడిద స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలియజేశారు కేసును చేదించినందుకు పోలీసులను పై అధికారులు ప్రశంసించినట్లు కూడా తెలిపారు.

ఆర్జెడీ ప్రతాప్ రెడ్డిని తొలగించి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

- ప్రతాప్ రెడ్డి విద్యాశాఖ అధికారా? లేక వైసిపి పార్టీ నాయకుడా
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్

కదిరి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: స్థానిక కదిరి లోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు రెవెన్యూ డివిజన్ అధికారి రాఘవేంద్ర కి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ విద్యాశాఖ అధికారి అయిన కడప ఆర్జెడీ ప్రతాప్ రెడ్డి అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ఆదోని జ్యోతిర్మయి కాలేజీలో ఆదోని డివిజనల్ స్థాయి హెచ్ఎమ్స్ ,ఎమ్ఇఓ ల సమావేశం పెట్టి అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉంటే ప్రభుత్వ అధికారులు ఎన్నికల ప్రచారం నిర్వహించడం ఏంటనీ ప్రశ్నించి నిరసన తెలియజేసిన ఏఐఎస్ఎఫ్,నాయకులపై పోలీసులను ఉసిగొల్పి లాఠీఛార్జ్ చేయించారని,ఆదోని వన్ టౌన్ సి.ఐ విక్రమసింహ అత్యుత్సాహం ప్రదర్శించి, దుర్మార్గంగా అరెస్టు చేయడం జరిగిందని, నిరసనలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ 20 మంది కార్యకర్తలని దుర్మార్గం గా అరెస్టు చేసి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, తక్షణమే అరెస్టు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను విడుదల చేసి, విద్యార్థి నాయకులను తీవ్రంగా కొట్టి, గాయపరిచిన వన్ టౌన్ సి.ఐ విక్రమసింహ ను సస్పెండ్ చేయాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పశ్చిమ నియోజకవర్గంలో (కడప, కర్నూలు, అనంతపురం ఉమ్మడి జిల్లాలు) హెడ్ మాస్టర్స్ ,ఎమ్ఈఓ ,లతో సమావేశాలు జరిపి అధికార పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ విద్యాశాఖ అధికారులను బెదిరిస్తున్న అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న ప్రతాపరెడ్డి పై ఎన్నికల కమిషన్ శాఖాపరమైన చర్యలు తీసుకొని సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన తెలియజేస్తున్న విద్యార్థి, యువజనసంఘాల నాయకుల అక్రమంగా అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్య వాదులు, మేధావులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు నళ్లజోడు పవన్ , శేషం మహేంద్ర, నాయకులు వేణు, నవీన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంభన్న తాత రథోత్సవం

డి. హిరేహాల్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: మండల పరిధిలోని పులకుర్తి గ్రామంలో వెలసిన ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ జంబన్న తాత ఆలయంలో సోమవారం నాడు ఘనంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు..ప్రతీ ఏటా ఆనవాయితీగా శివరాత్రి అమావాస్య సందర్భంగా ఈ రథోత్సవం నిర్వహిస్తారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపడతారు. ఈ సందర్భంగా సోమవారం తెల్లవారుజామునే ఆలయంలో పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసి స్వామీ వారికి కుంకుమార్చన రుద్రభిషేకాలు నిర్వహించి ఇతర పూజ కార్యక్రమాలు చేశారు తిరిగి సాయంకాలం స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకి సేవ నిరహించి తిరిగి రథాన్ని ఘజ మాలలు తోరణాలతో అలకరించి పెద్ద ఎత్తున ప్రజలు గ్రామస్థులు పాల్గొని డప్పు వాయిద్యాల నడుమ శివ నామ స్మరణతో రథోత్సవాన్ని ఊరేగిస్తారు. ఈ రథోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా చిన్నారులు కోలాటం నృత్య ప్రదర్శన నిర్వహించారు గత వంద సంవత్సారాలకు పూర్వం ఇక్కడ జంబన్న తాత సజీవ సమాధి పొంది ఎంతో ప్రసిద్ధి గాంచిన ఈ ఆలయం ప్రాముఖ్యత కలిగిన ఆలయం కావడంతో ఈ రథోత్సవ కార్యక్రమానికి ఆంధ్ర కర్నాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు రథోత్సవ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

అన్న క్యాంటీన్ ద్వారా ప్రతి పేదవాడి కడుపు నింపుతాం

- ధర్మవరం దేశం నాయకులు

ధర్మవరం, ఫిబ్రవరి 20, మనం న్యూస్: ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ అస్పత్రి ప్రక్కన గల పాత అన్న క్యాంటీన్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కి వచ్చిన రోగులు, వారి సహాయకులతోపాటు సంతకు వచ్చిన ప్రజలు పెద్ద ఎత్తున ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పేదవాడికి పట్టెడన్నం పెట్టడానికి చేతులు రావడంలేదని విమర్శించారు. రాబోవుకాలంలో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశమేనని అప్పుడు ప్రతి పేదవారి కడుపు నింపే విధంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో దేశం నాయకులు పురుషోత్తం గౌడ్, పోతలయ్య, వెంకటేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏడు మంది నామినేషన్లు దాఖలు

అనంతపురం, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : కడప- అనంతపురం- కర్నూల్ ఉపాధ్యాయ, పట్టభద్ర, స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోమవారం ఏడు మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసారు. ఉపాధ్యాయ నియోజక వర్గంకు సందె మాధవరావు (ఇండిపెండెంట్) నామినేషన్ దాఖలు చేశారు. అదేవిదంగా పట్టభద్రుల నియోజక వర్గంకు ఆరు మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో ఎం. ఆనంద్ కృష్ణ (ఇండిపెండెంట్),పోతుల నాగరాజు (ఇండిపెండెంట్), పిల్లకదపు చంద్రశేఖర్ (ఇండిపెండెంట్), రాగిరి చంద్రప్ప (ఇండిపెండెంట్), సల్కాపురం అమృత్ కుమార్ (ఇండిపెండెంట్), నల్లాని రమేశ్ నాయుడు (ఇండిపెండెంట్), లున్నారు. స్థానిక సంస్థల నియోజకవర్గంకు ఎవరూ నామినేషన్లు దాఖలు చేయలేదు.

మాజీ ఎంపీ కుటుంబానికి న్యాయం జరిగింది

- పొగాకు రామచంద్ర

అనంతపురం, ఫిబ్రవరి 20, మనం బ్యూరో: దివంగత బీసీ నేత, మాజీ ఎంపీ కీ.శే. సానిపల్లి గంగాధర్ సతీమణి మంగమ్మ గారికి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా ప్రకటించడంతో మాజీ ఎంపీ కుటుంబానికి న్యాయం జరిగిందని వాల్మీకి ఎస్టీ సాధన రాష్ట్ర నేత, పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ సిపి నాయకులు పొగాకు రామచంద్ర హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైకాపా ఆవిర్భావం ప్రారంభంలో 2012- 2014 సంవత్సరాల మధ్య మాజీ ఎంపీ గంగాధర్ సతీమణి మంగమ్మ గారు పెనుకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్తగా పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేశారని వాల్మీకి కులంలోని ఒక వర్గం వ్యతిరేకించడంతో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ నారాయణను పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించారన్నారు. సానిపల్లి మంగమ్మగారి కష్టాన్ని గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకిలను గుర్తించి, గౌరవించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి అండగా ఉంటామని పొగాకు రామచంద్ర తెలిపారు.

గూగూడు జంట ఆలయాలను దర్శించుకున్న పరిటాల శ్రీరామ్

నార్పల ఫిబ్రవరి 20(మనం న్యూస్) ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం రామాపురం గ్రామంలో ఒక కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ వెళ్తుండగా నార్పల మండలం గూగూడు గ్రామంలో జంట ఆలయాలు శ్రీ గూగూడు కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామి దర్శించుకొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న ₹టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటి సభ్యులు ఆలం నరసానాయుడు₹ మరియు మండల నాయకులు,కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ

- కోర్సును ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు
- టీటీడీ జేఈవో సదా భార్గవి

తిరుపతి (టీటీడీ),ఫిబ్రవరి 20, మనం న్యూస్: కోవిడ్ అనంతర పరిణామాల నేపథ్యంలో ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని టీటీడీ జేఈవో సదా భార్గవి చెప్పారు. విద్యార్థులు ఆయుర్వేద వైద్యాన్ని ఇష్టపడి చదివి లోతైన పరిజ్ఞానం సంపాదిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాల 2022-23 బ్యాచ్ నూతన విద్యార్థులకు 15 రోజుల శిక్షణా కార్యక్రమం కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జేఈవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తి సదా భార్గవి మాట్లాడుతూ, శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత విద్యనభ్యసించడం విద్యార్థుల పూర్వజన్మ సుకృత మన్నారు. ఎంబిబిఎస్ సీటు రానందువల్ల ఆయుర్వేద వైద్యంలో చేరామనే అభిప్రాయం ఉంటే వెంటనే వదిలేయాలన్నారు. ఎంబిబిఎస్ సీటు వదులుకుని ఆయుర్వేద వైద్య కోర్సులో చేరుతున్న వారు చాలామంది ఉన్నారని ఆమె తెలిపారు. భారతీయ సనాతన వేదాలతో మిళితమై ఉన్న ఆయుర్వేద వైద్యాన్ని ప్రపంచమంతా ఆదరిస్తోందన్నారు. కోవిడ్ సోకిన వారు, కోవిడ్ సోకకుండా ముందు జాగ్రత్తలు పాటించిన వారు ఆయుర్వేద కషాయాలు, మందులు వాడిన విషయం అందరికీ తెలుసునన్నారు. భారతీయుల వంటిల్లే పెద్ద వైద్యాలయమని ఆమె చెప్పారు. సామాజిక, వాతావరణ మార్పుల వల్ల జనానికి అనేక జబ్బులు వస్తున్నాయని, వీటిని పూర్తిగా నయం చేయడం, రాకుండా చేయగలిగే శక్తి ఆయుర్వేదానికి ఉందని జేఈవో వివరించారు. ఆయుర్వేద వైద్యం సమాజానికి ఎలా ఉపయోగపడుతుందో అర్థం చేసుకుని దాన్ని జనంలోకి తీసుకుని వెళ్లాలని పిలుపునిచ్చారు. టీటీడీ ఆయుర్వేద కళాశాలకు 40 సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. కళాశాలలో సెమినార్ హాల్ నుంచి అవసరమైన అన్ని వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయస్థాయి సెమినార్లు,వర్క్ షాప్ లు నిర్వహిస్తామన్నారు. 15 రోజుల శిక్షణా కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆయుర్వేద కళాశాలను ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, ఆయుర్వేద ఆసుపత్రిని సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ చక్కగా నిర్వహిస్తున్నారని జేఈవో అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ మురళీ కృష్ణ కళాశాల ప్రగతి, ఇక్కడి విద్యార్థులు సాధించిన విజయాలు, అందుకున్న ఉన్నత స్థానాల గురించి వివరించారు. ఆసుపత్రి అభివృద్ధి, నిర్వహణ పై సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరం తో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు...

వాలంటీర్ల, సచివాలయాల పనితీరును ఓర్చుకోలేక ప్రతిపక్షం అధికారంలోకి వస్తే తీసేస్తామంటున్నారు

రాజంపేట, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : నియోజకవర్గం సుండుపల్లి మండలంలో సోమవారం జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులు కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహ సారధులను ఉద్దేశించి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి గారు సంక్షేమ పథకాలు అమలు చేసే క్రమంలో వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది ప్రజలకు చేస్తున్న సేవలను తట్టుకోలేక మరోసారి ప్రభుత్వం ఎక్కడ అధికారంలోకి వస్తుందోనని కొంతమంది ప్రతిపక్ష మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లను సచివాలయాలను తీసేస్తామని బహిరంగ మాటలు చెబుతున్నారని గృహసారధులు సచివాలయాలకు వాలంటీర్లకు తోడుగా ప్రజల్లో తిరుగుతూ తమకు కేటాయించిన 25 ఇళ్ల వద్దకు వెళ్లి గత ప్రభుత్వాలు చేసిన కార్యక్రమాలు మన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని, పార్టీ కోసం కష్టపడి పని చేయాలని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి అన్నారు.గృహసారధులు కిట్టును కొత్తగా నియమితులైన మండల సచివాల కన్వీనర్ల ఇంచార్జ్ రెహమాన్ ఖాన్ గారికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి మరియు రాజంపేట నియోజకవర్గం పరిశీలకులు కృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సుండుపల్లి ఎంపీపీ జడ్పీటీసీ ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు వాలంటరీలు గృహసారుదులు సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

నందమూరి ముద్దుబిడ్డ తారకరత్నకి ఘన నివాళులర్పించిన బత్యాల

రాజంపేట, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : హైదరాబాదు సిటీలోని ఫిల్మ్ ఛాంబర్ లో ప్రముఖ సినీనటుడు, టీడీపి యువనేత నందమూరి ముద్దుబిడ్డ తారకరత్న గారి పార్థివదేహానికి పుష్పమాలాంకృతం చేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబసభ్యులైన నందమూరి మోహన్ కృష్ణ, బాలకృష్ణ, పురందేశ్వరి ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాజంపేట నియోజకవర్గం అభ్యర్థి బత్యాల చంగల్ రాయుడు, ఈ కార్యక్రమంలో రాయచోటి మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ చల్లా రామచంద్రారెడి (బాబు) ఇంకా తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరాలయంలో వైభవంగా త్రిశూలస్నానం

తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 20, మనం న్యూస్: తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన సోమవారం ఉదయం త్రిశూలస్నానం వైభవంగా జరిగింది. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు శ్రీ నటరాజ స్వామివారు సూర్యప్రభ వాహనంపై అన్నారావు సర్కిల్ వరకు వెళ్లి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు.ఉదయం 9 గంటలకు అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూలస్నానం నిర్వహించారు. కపిలేశ్వరస్వామివారి ఆయుధమైన త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు. పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు.సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు ధ్వజావరోహణంతో శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 8 నుండి 10 గంటల వరకు రావణాసుర వాహనసేవ జరుగనుంది.హరిబ్రహ్మాదులకే లభ్యం గాని పవిత్రపాదపద్మాలను హృదయ చక్రంలో నిలుపుకొని నిత్యం ధ్యానం చేసిన రాక్షసభక్తుడు రావణుడు. తపస్సంపన్నుడైన రావణుడు పర స్త్రీని చెరబట్టడమనే దుర్మార్గానికి పాల్పడటం, శిష్టులైన దేవతలకు హాని తలపెట్టడం వల్ల రామబాణానికి హతుడయ్యాడు. ఇలాంటి రావణుడిని వాహనంగా చేసుకుని శ్రీకపిలేశ్వరస్వామి భక్తులకు దర్శనమిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ పార్థసారధి, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్,బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

అన్నదాన కేంద్రం అర్జీదారుల, ప్రజల ఆకలి తీరుస్తుండడం ఆనందదాయకం

రాయచోటి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: జిల్లా కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కేంద్రం గ్రీవెన్ సెల్ అర్జీదారులకు, ప్రజలకు ఆకలి తీరుస్తుండడం ఆనందదాయకంగా ఉందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ సిపి నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ సౌజన్యంతో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నదాన కేంద్రాన్ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సందర్శించి అర్జీదారులుకు,ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా నలుమూల నుంచి గ్రీవెన్ సెల్ రోజున సోమవారం నాడు పేదలు కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయాలకు వస్తుంటారని, బోజనాలకు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన అన్నదానం నేటితో పదవవారం అయిందన్నారు.ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అన్నదాన కార్యక్రమానికి కొంతమంది దాతలు ముందుకు వస్తుండడం అభినందనీయమన్నారు.

అమెరికా అభివృద్ధిలో భారతీయులే కీలకం



విజయవాడ, ఫిబ్రవరి 20: మనం బ్యూరో: అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఒక శాతానికి కాస్త ఎక్కువ ఉన్న భారత సంతతి ప్రజలు అక్కడి ప్రభుత్వాలకు వసూలయ్యే పన్నుల మొత్తంలో 6 శాతం చెల్లిస్తున్నారంటే వారు ఎంతటి అభివృద్ధి సాధించారో అర్థం చేసుకోవచ్చని రాజ్యసభ సభ్యులు. వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి వెల్లడించారు. సామాజిక మాధ్యమాల వేదికగా సోమవారం ఈ విషయం తెలిపారు. అమెరికాలోని జార్జియా రాష్ట్రానికి చెందిన అమెరికా (కాంగ్రెస్లోని దిగువసభ) ప్రతినిధుల సభ సభ్యుడు రిచ్మండ్ మెక్ కార్మిక్ వెల్లడించిన విషయాన్ని గుర్తుచేశారు. (భారతీయులు) అమెరికా సమాజంలో ఒక శాతం మాత్రమే ఉన్నప్పటికీ, ఆరు శాతం పన్నులు చెల్లిస్తున్నారు. ఇండియన్ల ఉత్పాదక శక్తి అత్యధికం. వారు సమస్యలు సృష్టించరు. చట్టాలకు విధేయులై ఉంటారని మెక్ కార్మిక్ ప్రశంసించారని అన్నారు. ఏటా పాశ్చాత్య దేశాల్లో, ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేయడానికి పయనమయ్యే వారి సంఖ్య ఇండియాలో పెరిగిపోతోందని దేశంలో యువతీయువకులైన నిపుణులు, ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులు అమెరికా, కెనడా వంటి అమెరికా ఖండ దేశాలకు, ఇంగ్లండ్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి ఐరోపా దేశాలకు వెళ్లడం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగునాట కనిపించే దృశ్యం. చదువు, ఉపాధి కోసం దేశ ప్రజలు ఇతర సంపన్న దేశాలకు వలసపోవడం భారతదేశానికి ప్రయోజనకరమే గానీ నష్టదాయకం కాదు. వివిధ రంగాల్లో ఎనలేని ప్రగతి సాధించిన అమెరికాలో భారత సంతతి ప్రజల పాత్ర అత్యంత కీలకమని గుర్తుచేశారు. గత పాతికేళ్లుగా ఇండియా నుంచి ముఖ్యంగా తెలుగు ప్రాంతాల నుంచి విద్యార్థులుగా అమెరికా వెళ్లి ఉద్యోగులుగా అక్కడ స్థిరపడుతున్న యువతీయువకుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతోందని వారికి కొన్నాళ్లకు గ్రీన్ కార్డులు, తర్వాత అమెరికా పౌరసత్వం లభిస్తున్నాయని విజయసాయి రెడ్డి అన్నారు. 1965 నుంచి అమెరికా వెళ్లిన డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర వృత్తి నిపుణుల సంఖ్య పెరిగిపోవడంతో అమెరికాలో భారతీయ-అమెరికన్ల జనాభా ఒక శాతానికి చేరుకుంది. అమెరికా జనాభాలో భారత సంతతి జనం 42 లక్షల వరకు ఉంటారని అంచనా. ఇతర జాతుల అమెరికన్ల తలసరి ఆదాయంతో పోల్చితే భారతీయుల ఆదాయం చాలా ఎక్కువ. ఇతర ఆసియా దేశాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడిన వారితో పోల్చి చూస్తే ఇండియన్లు అత్యధిక ఆదాయం, వేతనాలు వచ్చే నైపుణ్యమున్న ఉద్యోగాలు, వ్యాపారాల్లో ఉండడమే దీనికి కారణం. 21 వ శతాబ్దం మొదటి పాతికేళ్లలో భారతీయులు విద్యార్థులుగా విదేశాలకు వెళ్లి ఉద్యోగులుగా పాశ్చాత్య దేశాల్లో స్థిరపడడం వల్లే వారు ఊహించలేనంత ఎక్కువగా ప్రగతి సాధిస్తున్నారు. 2022లో ఇండియా నుంచి ఏడున్నర లక్షల మంది విద్యార్థులు 150 దేశాల్లోని యూనివర్సిటీల్లో చదవడానికి వెళ్లారు. వారిలో మూడొంతుల మంది ప్రధానంగా అమెరికా, కెనడా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా వర్సిటీల్లో చేరారు. ఇలా పాశ్చాత్య దేశాల్లో ఉన్నత విద్య భారతదేశానికి ఆదాయంతోపాటు ఆయా దేశాలకు భారతీయుల నుంచి పన్నుల రూపంలో పెద్ద మొత్తంలో డబ్బు సమకూరుతోందని విజయసాయి రెడ్డి తెలిపారు.

ఆలయానికి నగదు వితరణ

లక్కిరెడ్డిపల్లి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: లక్కిరెడ్డిపల్లె అనంతపురం గంగమ్మ దేవస్థానానికి లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో వాటర్ పైపు లైన్ కొరకు డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి డాక్టర్ రెడ్డి కీర్తి ల సౌజన్యంతో 9700 రూపాయల ను ఆలయం నకు విరాళం ఇవ్వడం జరిగినది అనంతరం లయన్ డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణకై తమ వంతు కృషిగా ఈ విరాళాన్ని ఆలయానికి అందిస్తున్నట్టు పేర్కొన్నారు భవిష్యత్తులో పర్యావరణానికి సంబంధించిన ఇలాంటి కార్యక్రమాలు తరచూ చేస్తూ ఉంటామని ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ హరీష్ చంద్ర సభ్యులు లయన్ ప్రసాద్ గారు మరియు అశోక్ రెడ్డి గారు ఆలయ మెంబర్ ప్రసాద్ గారు తదితరులు పాల్గొన్నారు.

మానవతా విలువలు పెంపొందాలి

సంబేపల్లి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: విద్యార్థులలో చిన్ననాటి నుండే దేశభక్తి,మాతృభక్తి, మానవతా విలువలు పెంపొందాలని వాత్సల్య భారతి సంస్థ గౌరవాధ్యక్షులు మల్లుబట్ల కుమారస్వామి అన్నారు. సోమవారం ఉదయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు- దేశభక్తి, మాతృభక్తి అనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనకు గల బాధ్యతను అంకిత భావంతో నిర్వర్తించడమే దేశభక్తి కలిగి ఉండడం అన్నారు.ప్రస్తుతం సమాజంలో కుటుంబవ్యవస్థ, మనుషుల విలువలు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. మానవతా విలువలు మరుగునపడి వస్తువుల వ్యామోహం పెరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో మానవీయ విలువలు పెంపొందాలని ఆకాంక్షించారు. అనంతరం సంస్థ జాయింట్ సెక్రెటరీ సిద్ధాంతి అరిందం కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. కృషి, పట్టుదల కలిగి ఉండి అనుకున్న లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. సమయపాలన, క్రమశిక్షణ పాటిస్తూ జీవన విలువలు పెంపొందించుకోవాలన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుదల కోసం ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. సంస్థ సభ్యులు ఎస్ చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయినిలు ఉమాదేవి, సుజాత, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రాలయంలో లోక కల్యాణం కోసం చండీహోమం

రాయచోటి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: రాయచోటి లో వెలసిన వీరభద్రుని బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం లోక కళ్యాణంకోసం చండీ హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కి ఆలయ కమిటీ చైర్మన్ పోలంరెడ్డి విజయ, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డి, ఈఓ రమణా రెడ్డి ల ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేదపండితులు అయిన కర్నూలు జిల్లా నంద్యాల నందుల మఠం నకు చెందిన శశిభూషణ సిద్ధాంతి బృందం వేదమంత్రోచ్చర ణలతో హోమం నిర్వహించారు. హోమాన్ని భక్తి శ్రద్ధలతో , శాస్త్రోక్తకంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ లోకకల్యాణం కోసం హోమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి ఆశీర్వాదాలుతో ప్రజలందరూ సుఖ సంతోషాలుతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.స్వామి అమ్మవార్లకు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలుభద్రకాళీ సమేత వీరభద్రులకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో శ్రీకాంత్ రెడ్డిని సత్కరించారు.మాడ వీధులు నిర్మాణం కావడం హర్షదాయకం... వీరభద్ర స్వామి ఆలయానికి మాడ వీధుల నిర్మాణాలు పూర్తి కావడం హర్షదాయకమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆలయంలోని అభివృద్ధి పనులును శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు.

ఏటా ఇరభై శాతం రహదారి ప్రమాదాలను తగ్గించే దిశగా చర్యలు ఉండాలి

తిరుపతి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, యాక్సిడెంట్లలో గాయపడిన క్షతగాత్రులకు గోల్డెన్ అవర్ లోపు ఆసుపత్రులలో చేర్పించి ప్రాణాలు కాపాడడం మన అందరి భాధ్యత అని, రహదారి ప్రమాదాలలో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నదని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు తప్పక పాటించి ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గించాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు అన్నారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన జిల్లా రహదారి భద్రత సమావేశంలో డి ఆర్ ఓ సమీక్షిస్తూ యాక్సిడెంట్ల నివారణ చర్యల పై నేషనల్ హైవే , ఆర్ అండ్ బి అధికారులు హెల్త్, పోలీస్, రవాణా శాఖ అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను, మరణాలను నివారించుటకు అన్ని శాఖల సమన్వయంతోనే సాధ్యమన్నారు. ఎం ఆర్ పల్లి ఏర్పేడు శ్రీకాళహస్తి, చిల్లకూరు గూడూరు తదితర ఎన్హెచ్ 16, ఎన్ హెచ్ 71 ఎన్హెచ్ 205 రహదారుల లో ప్రమాదకర మలుపులు వద్ద భద్రతా పరమైన సైన్ బోర్డులు, అవసరమైన చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలలో చాలా మందికి రహదారి నియమావళి పై అవగాహన లేకపోవడం, డ్రైవర్ల అవగాహన లోపం, బాధ్యత రాహిత్యం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాత్రివేళ జాతీయ రాష్ట్ర రహదారులపై ఎట్టిపరిస్థిల్లో వాహనాలు నిలపరాదని అన్నారు. తప్పనిసరిగా అన్ని వాహనాల వెనుక వైపున రేడియం స్టిక్కర్ ఏర్పాటు చేసుకునేలా సంబంధిత రవాణా శాఖ, పోలీసు అధికారులు చూడాలని అన్నారు. ఎన్ హెచ్ సాంకేతిక ప్రమాణాలను అధికారులు తప్పక అమలు చేయాలని సూచించారు. టోల్గేట్ సమీపంలో డ్రైవర్లు రాత్రి సమయంలో సేద తీరే విధంగా సుమారు 5 ఎకరాలు భూమిని గుర్తించాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గుడ్ సమారిటన్ స్కీం కింద ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో గోల్డెన్ హవర్ లో ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేసి ఆసుపత్రులకు తరలించిన వారికీ ప్రోత్సాహకంగా రూ.5 వేలు అందించబడుతుందని, ప్రతి పౌరుడు భాద్యతతో వ్యవహరించి ప్రమాద బాదితులకు అండగా నిలవాలని తెలిపారు. ఇలాంటి గుడ్ సమారిటన్ ల వివరాలను పోలీసులు నిర్బందించి తీసుకోవడానికి కోర్టుకు రావాలని ఇబ్బంది పెట్టడం జరగదని అన్నారు. పోలీసులు తదనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. క్షతగాత్రులను చేర్చిన ఆసుపత్రులలో ప్రమాద బాదితుల వివరాలు కేంద్ర ప్రభుత్వం ఎన్.ఐ.సి వరి ఐరాడ్ యాప్ లో నమోదు చేయడం ద్వారా జాతీయ స్థాయి వరకు ఈ వివరాలు అందుబాటులో ఖచ్చితత్వంతో ఉంటాయని సంబందిత డాక్టర్ లు దీనిపై పూర్తి అవగాహనతో ఉండాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఆసుపత్రిలో గుడ్ సమ్మారిటన్ పథకం గురించి అందరికీ కనపడే విధంగా వివరాలను పొందుపరచాలని అన్నారు. డి ఎం హెచ్ ఓ దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది వాలంటిర్లు, ఎన్.జి.ఓ లు అవగాహన కలిగి ఉన్నారని వారు గుడ్ సమారటన్ గా క్షతగాత్రులకు వారి వంతు సహాయంగా ఆస్పత్రులకు తరలించే కార్యక్రమం లో పాలు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి, రవాణా శాఖ, ట్రాఫిక్ డిఎస్పి, ఎన్ హెచ్ అధికారులు ఎన్హెచ్ 205 సి మల్లవరం జంక్షన్ నుండి రామానుజపల్లి రామచంద్రపురం జంక్షన్ తనపల్లి తిరుచానూరు జంక్షన్లు పరిశీలించి సైన్ బోరడ్స్ బ్లింక్స్, జీబ్రా లైన్స్, లైటింగ్ ఏర్పాటు కొరకు చర్యలు చేపట్టామని జిల్లా రవాణా శాఖ అధికారి సీతారామరెడ్డి తెలిపారు.లీల మహల్ నుండి కరకంబాడి రోడ్డు మార్గంలో ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏటా ఇరవై శాతం రహదారి ప్రమాదాలను తగ్గించే దిశలో చర్యలు ఉండాలని ప్రభుత్వం నిర్దేశించిందని ఈ అంశంపై ఉన్నత స్థాయిలో సమీక్ష చేస్తున్నారని కమిటీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ పి డి హరికృష్ణ, ఆర్డీవో లు కనక నరసారెడ్డి రామారావు ట్రాఫిక్ డిఎస్పి కాటమ రాజు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి, రవాణా శాఖ ఎం.వి.ఐ లు, ఎస్.హెచ్.ఓ లు, ఎన్ హెచ్ , ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం

ఎంపిడివో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 20(మనం న్యూస్): జి కే వీధి మండలంలోని అన్ని పంచాయితీల సెక్రటరీలకు సోమవారం ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి వి టి జి సర్వే ఈ రోజుతో అన్ని పి వి టి జి గ్రామాలలో పూర్తి చెయ్యాలని తెలిపారు. అలాగే వేసవిలో మంచినీటి సమస్య రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఎం ఎల్ సి ఎన్నికలకు సంబంధించి మోడల్ కండాక్ట్ ఆఫ్ కోడ్ అమలుపరచాలని సూచించారు. ముఖ్యంగా స్టాఫ్ అటెండెన్స్ వందశాతం , ఇంటిపన్ను కూడా 100శాతం ఉండాలని తెలియజేశారు.

ద్రావిడ విశ్వవిద్యాలయం విద్యార్థులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్

కుప్పం, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయం క్రికెట్ పురుషుల జట్టు 16 మంది క్రీడాకారులతో సౌత్జోన్ ఇంటర్ యూనివర్శిటీ క్రికెట్ టోర్నమెంటులో పాల్గొననున్నది. ఈ టోర్నమెంట్ కర్ణాటక రాష్ట్రం బెంగళూరు రేవా యూనివర్శిటీ వారి ఆధ్వర్యంలో 03.03.2023 వరకు జరుగుతుందని వర్శిటీ పిజికల్ ఎడ్యుకేషన్ ఇన్చార్జ్ విభాగాధిపతి ప్రొఫెసర్ జె.వి.సత్యవాణి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ప్రొఫెసర్ టి. అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు టోర్నమెంటులో పాల్గొనే వర్శిటీ జట్టు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు క్రీడలలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచి వర్శిటీకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ ఆచార్య ఎస్.కరీముల్లా, ఫిజికల్ ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్ నవీన్కుమార్ పి ఆర్ ఓ - డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర జిల్లా యువత ఉపాధ్యక్షుడు..

బంగారుపాలెం, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ హోంశాఖ మంత్రి విడుదల రజిని సోమవారం చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ పార్టీ యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మహేంద్ర. తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మహేంద్ర కలిశారు. వైసిపి పార్టీ అభివృద్ధికి చర్యల గురించి చర్చించడం జరిగింది. రానున్న 2024 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీని ముందుకు తీసుకునే విధంగా కష్టపడతారని మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం తరపున

శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దేవస్థానం చైర్మన్, ఈవో

కాణిపాకం, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీకాళహస్తి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన కాణిపాకం దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి మరియు కార్యనిర్వహణధికారి వెంకటేశు కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు , ఈ.వో సాగర్ బాబు, పాలక మండలి సభ్యులు, కాణిపాకం దేవస్థానం ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, హరిమాధవరెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం ఏఈఓలు సతీష్ మాలిక్, ప్రసాద్, సూపర్డెంట్ కోదండపాణి,అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మాతాశిశు మరణాలు జీరో స్థాయికి రావాలి

-జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, ఫిబ్రవరి 20, మనం న్యూస్: జిల్లాలో మాతాశిశు మరణాలు జీరో స్థాయికి రావాలని వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు వైద్యం అందించడంలో, పోషకాహారాలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆదేశించారు.సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా ప్రసూతి మరణాల నిఘా, ప్రతిస్పందన (ఎం.డి.ఎస్.ఆర్.) కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వైద్య అధికారులతో, ప్రసూతి మరణాలకు సంబందించిన వారి కుటుంబీకులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత డిసెంబర్ మాసంలో జరిగిన రెండు మాతృ మరణాలు, ఐదు శిశు మరణాలపై సమీక్ష నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు కొన్ని వేల కోట్లు ఖర్చు చేస్తున్నదని భాద్యతతో వైద్యశాఖ గర్భిణీలకు వైద్యం అందించడంలో శ్రద్ధ కనబరచాలని, మహిళా శిశుసంక్షేమ శాఖ పోషకాహార లోపాలు ఉన్న గర్భిణీ స్త్రీలకు సరైన పోషకాహారం అందించడం, ఇరాన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు సరైన సమయానికి వాడేలా చూడాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. మాతృ మరణాలకు సంబంధించి వాకాడు మండలం బాలిరెడ్డి పల్లి అఖిల, డక్కిలి మండలం వెంకటరమణమ్మ మరణాలపై చికిత్స అందించిన డాక్టర్లతో, కుటుంబ సభ్యులతో వైద్య చికిత్సలపై ఆరా తీశారు. హై రిస్క్ గర్భవతులు అని గుర్తించినా స్థానికంగా చికిత్స అందించడం, కనీసం ప్రసవానికి వారం ముందే ప్రధాన ఆసుపత్రులలో చేర్పించకపోవడం అలసత్వం అవుతుందని పూర్తి స్థాయి విచారణకు డి.ఎం.అండ్. హెచ్.ఓ. ను ఆదేశించారు. 108 వాహనాలు హై రిస్క్ గర్భవతులకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని, పి.హెచ్.సి. డాక్టర్లు 108 కాల్ సెంటర్ తో పాటు స్థానిక డ్రైవర్ నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శిశు మరణాలకు సంబంధించి పిచ్చాటూరు మండలం ముడియూరు బేబి ఈశ్వర్ కు పాలు పట్టడంలో తల్లిదండ్రుల పొరపాట్లు, డక్కిలి కి సంబంధించి చెంచు లక్ష్మి బేబీ బరువు తక్కువతో పుట్టడం, గూడూరు మండలం చెన్నూరు శ్రీలత బేబి గుండెకు రంధ్రం, చిల్లకూరు మస్తానమ్మ బేబి తీవ్ర జ్వరంతో , శ్రీకాళహస్తి ఎంపేడు ప్రమీలమ్మ బేబి బరువు తక్కువతో పుట్టడం వల్ల మరణాలు సంభవించడం జరిగిందని, వైద్య అధికారులు, శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీలు, ఎ.ఎన్.ఎం. లు, ఆశా లు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు త్వరలో శిక్షణ ఇవ్వాలని, తల్లిదండ్రులకు ఇవ్వవలసిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లాలో మాతృ మరణాలకు తావివ్వరాదని ఆదేశించారు.ఈ సమీక్షలో కమిటీ కన్వీనర్ డి.ఎం.హెచ్.ఓ. శ్రీహరి, డి.సి.హెచ్.ఎస్. ప్రభావతి, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ పార్థసారథిరెడ్డి, డి.ఐ.ఓ. శాంత కుమారి, చిన్న పిల్ల ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణ, ఎం.డి.ఆర్. నోడల్ ఆఫీసర్ డా.నీలిమ, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ప్రసన్నా టాగూర్, సి.డి.పి.ఓ. పద్మజ, 108 సర్వీసెస్ పవన్ కుమార్, పి.హెచ్.సి. డాక్టర్లు, మాతృ శిశు మరణాలు జరిగిన కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

పాలిసెట్- 2023పై అవగాహన సదస్సు

కుప్పం, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు గాను రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ మండలి నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష పాలిసెట్ 2023 గురించి స్థానిక డాక్టర్ వైసి జేమ్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్నాథరావు డాక్టర్ సయ్యద్ హుస్సేన్ సీనియర్ లెక్చలర్ ఇన్ ఇంగ్లీష్ మరియు డిఎన్ రమేష్ లెక్చరర్ ఇన్ కెమిస్ట్రీ ప్రభుత్వ బాలుర మరియు బాలికల హైస్కూలలో అవగాహన సదస్సు నిర్వహించారు పదవ తరగతి తర్వాత సుస్థిరమైన కెరీర్ త్వరితగతిని ఉపాధి పొందుటకు మరియు ఉజ్వల భవిష్యత్తుకు పాలిటెక్నిక్ మరియు డిప్లమా కోర్సులు చదువుట ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు డిప్లమా కోర్సులలో పరిశ్రమలతో అనుసంధానము మరియు వాటి అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు ఉంటాయని తెలిపారు 10వ తరగతి పాసైన మరియు ప్రస్తుతం 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పాలిసెట్ 2023 ప్రవేశ పరీక్షలు వ్రాయుటకు అర్హులని తెలిపారు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొనుటకు పాలిటెక్నిక్ కోర్స్ లు మొదటి మెట్టుగా మలుచుకోవాలని చెప్పారు పాలీసెట్ 2023 ప్రవేశ పరీక్ష 10.05.2023 బుధవారం నిర్వహిస్తారని దీని కొరకు ఆన్లైన్ ద్వారా 30.04.2023 లోపల దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకొని విద్యార్థులు వారి పదవ తరగతి హాల్ టికెట్, పాస్ పోర్టు సైజ్ ఫోటో, మొబైల్ ఫోను తప్పక తీసుకురావాలని తెలిపారుదరఖాస్తు రుసుము ఓసి మరియు బిసి లకు రూ400 మరియు ఎస్ సి, ఎస్టి లకు రూ 100 ఉంటుందని తెలిపారు ప్రవేశ పరీక్షను కుప్పం కేంద్రంగా నిర్వహించబడునని తెలిపారు ఆన్లైన్ దరఖాస్తు చేసుకొని వారికి డాక్టర్ వైసి జేమ్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హెల్ప్ లైన్ కేంద్రం ద్వారా ఉచితంగా చేసి ఇవ్వబడునని తెలిపారు అంతేకాకుండా పాలీసెట్2023 కు ఉచిత కోచింగ్ ను ఏప్రిల్ 16 నుండి మే 6 వరకు నిర్వహిస్తామని చెప్పారు కనుక విద్యార్థులు ఈ అవకాశమును ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు ఈ సదస్సులో విద్యార్థినీ విద్యార్థులు ప్రధానో పాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వాళీశ్వరస్వామి రథోత్సవం

రామసముద్రం, ఫిబ్రవరి 20, మనం న్యూస్: ఘనంగా వాళీశ్వరస్వామి రథోత్సవం.మండలంలోని ఆర్ నడింపల్లి పంచాయతీ బలసముద్రం సమీపంలో ఉన్న వాళీశ్వరస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ప్రతి ఏడు శివరాత్రి సందర్భంగా స్వామివారి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. కానీ ఈ ఏడాది బలసముద్రం గ్రామస్తులు, అర్చకులు మద్య తగాదాలతో గొడవపడి తారాస్తాయికి చేరి చివరకు పోలీస్ స్టేషన్లో కేసులు కూడా నమోదైనట్లు సమాచారం.అలాగే ఈ ఏడాది వాళీశ్వరస్వమి ఉత్సవాలు కూడా జరగడం లేదని కొందరు పుకార్లు పుట్టించిన ఆ భగవంతుని దయవల్ల ,ఇంతకుముందు కన్న ఈ మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారని ప్రజలు అన్నారు.ఇ రథోత్సవంకు కర్నాటక, తమిళనాడు,ప్రక్క నియోజకవర్గాల నుంచి కూడా భక్తులు వేలసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మెక్కులు తీర్చుకున్నారు.

అగస్తేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పణ

-అంజూరు.శ్రీనివాసులు

తొట్టంబేడు, ఫిబ్రవరి 20, మనం న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అనుబంధ దేవాలయము పెద్ద కన్నలి గ్రామంలో వెలసిఉన్న శ్రీదుర్గాదేవి సమేత అగస్తేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పించారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ అంజూరు.తారక శ్రీనివాసులు మరియు ఆలయ అధికారుల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాల సమర్పించడం జరిగినది. ముందుగా ఆలయ నిర్వాహకులైన దశరథ రామిరెడ్డి రాజశేఖర్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి రామచంద్రారెడ్డి మురళి రెడ్డి రాజారెడ్డి రఘురామిరెడ్డి తదితరులు ఆలయ పూజారితో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి తదనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు. తదనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం.ముక్కంటి ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులుని శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమమును చైర్మన్ అంజూర్ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,అనుబంధ ఆలయాల ఇంచార్జ్ లక్ష్మయ్య, మరియు బాలా గౌడ్,సునీల్, తేజ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబల్లె ఆసుపత్రికి పెళ్లి రోజు కానుక

కురబలకోట, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : సాధారణంగా మొదటి పెళ్లి రోజును గ్రాండ్గా సెలబ్రేట్ చేసుకోవాలని ఆశిస్తారు. మండలంలోని ఎర్రబల్లె సచివాలయ పరిధిలోని కంటే వారిపల్లికి చెందిన నారాయణ రెడ్డి, నాగవేణి కుమార్తె సుకన్య అల్లుడు అమర్నాథ్ దంపతులు మాత్రం వినూత్నంగా ఆలోచించారు. ఊరి ఆసుపత్రి కోసం ఏదైనా చేయాలని ఆశించారు. ఎర్రుల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల సౌకర్యం కోసం మంచం పరుపు (బెడ్) సోమవారం విరాళంగా అందజేశారు. వీరిని గ్రామస్థులు, ఆరోగ్య సిబ్బంది అభినందించడంతో పాటు వారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఉప్పతి ఈశ్వర్, రవీంద్రరెడ్డి తధితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరునికి శ్రీవారి పట్టువస్త్రాల సమర్పణ

- సంప్రదాయబద్ధంగా సమర్పించిన టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి జ్ఞాన ప్రసూనాంబ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా టీటీడీ తరపున ఈవో ఎవి ధర్మా రెడ్డి దంపతులు సోమవారం సాయంత్రం పట్టు వస్త్రాలు సమర్పించారు . వీరితో పాటు టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలత కూడా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్దకు చేరుకున్న వీరికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈవో సాగర్ బాబు, పాలకమండలి సభ్యులు స్వాగతం పలికారు. దేవాంగుల మండపంలో అర్చకులు ధర్మారెడ్డికి తలపాగా చుట్టి పట్టు వస్త్రాలు తలమీద ఉంచారు. అక్కడి నుంచి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్న ఈవో దంపతులు, ఇతర ముఖ్యులతో కలసి శ్రీ సోమ స్కంధమూర్తి, శ్రీ జ్ఞాన ప్రసూనాంబ కు పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం వాయులింగేశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, గురు దక్షిణామూర్తి దర్శనం చేసుకున్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ, ప్రసాదాలుఅందించారు. తిరుమల శ్రీవారి ఆలయ పారుపత్తే దారు ఉమామహేశ్వరరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా గురప్ప స్వామి పూజ మహోత్సవం

పాకాల, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా గురప్ప స్వామి పూజ మహోత్సవ కార్యక్రమంను ఆలయ పెద్దలు, ఘనంగా నిర్వహించారు. సోమవారం పాకాల మండలం మణిపురెడ్డిపల్లి గ్రామంలో మనేరు వారి ఇలవేల్పు దైవమైన గురప్ప స్వామి పూజ మహోత్సవ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి మనేరు వాళ్లు కుటుంబాల సమేతంగా వాయిద్యాలతో విచ్చేసి పూజా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గురప్ప స్వామికి అభిషేకం అనంతరం సిద్ధ పూజ మహోత్సవ కార్యక్రమంను భక్తులు కన్నులు విందుగా తిలకించారు. ఈ సందర్భంగాసుమారు500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

శేష వాహనంలో వూరేగిన అగస్తేశ్వర స్వామి

చంద్రగిరి, ఫిబ్రవరి 20, మనం న్యూస్ : చంద్రగిరి మండలంలోని తొండవాడ సమీపంలో పవిత్ర స్వర్ణముఖి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ అగస్తేశ్వర స్వామి వారి రుద్ర కోటిపాద ముక్కోటి దేవాలయంలో సోమవారం ఉదయం శ్రీ ఆనందవల్లి సమేత అగస్తేశ్వర స్వామి వారు శేష వాహనంలో ఆలయ మాడవీధులలో వూరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొల్పి నిత్య పూజలు చేశారు .పంచ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. పట్టు పితాంభరాలను కట్టిపెట్టి, నానావిధ పరిమళ పుష్పాలతో అలంకరింపజేశారు. ఆనంద వల్లి సమేత అగస్తేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులను వేంచేపుగా వాహన మండపానికి తీసుకొని వచ్చారు. వాహన మండపంలో పెద్ద శేష వాహనం పైన ఉంచి ఆలయ మాడవీధుల లో ఊరేగించారు. మంగళ వాయిద్యాలు ముందుకు సాగుతుండగా హర హర మహాదేవ శంభో శంకర నినాదాలతో స్వామివారి ఊరేగింపు జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శనం చేసుకుని, వారి శక్తి కొలది పూజా ద్రవ్యాలు సమర్పించి, కానుకలు అర్పించారు. మధ్యాహ్నం వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు సాయంకాలం ఆనంద బల్లి అగస్తేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులను వేంచేపుగా వాహన మండపానికి తీసుకొని వచ్చి భూత వాహనంపై ఊరేగించారు .భూత వాహనంలో ఊరేగుతున్న స్వామి వారిని దర్శించుకుని భక్తులు ఆనంద పరవసులయ్యారు సర్వభూతల భూతాలకు అధిపతి అయిన పరమేశ్వరుడు తమను అనుగ్రహించాలని శంభో శంకర హరహర మహాదేవ అంటూ వెలుగెత్తి భక్తులు స్వామివారిని స్మరించారు. భక్తులు స్వామివారి భూత వాహనాన్ని మూసుకుంటూ ఆలయ ప్రదక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి తొండవాడ గ్రామంలోని యువకులు ,పెద్దలు ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ,అర్చకులు పాల్గొన్నారు.

'వైస్ కెప్టెన్' పదవి హుళక్కేనా...

ఇది కేఎల్‌కు మొదటి హెచ్చరికనా..?

న్యూఢిల్లీ: 71 బంతుల్లో 20 పరుగులు.. 41 బంతుల్లో 17 పరుగులు.. 3 బంతుల్లో ఒక్క పరుగు.. ఇవీ టీమ్‌ఇండియా 'వైస్ కెప్టెన్'గా గత మూడు ఇన్నింగ్స్‌లలో కేఎల్ రాహుల్ గణాంకాలు. ఓసారి గత పది ఇన్నింగ్స్‌లను తరిచిచూసినా గొప్ప ప్రదర్శనేం లేదు. గత పది ఇన్నింగ్స్‌లలో కనీసం ఒక్క అర్ధ శతకం నమోదు చేయలేదు. అత్యధిక స్కోరు ఎంతో తెలుసా.. 23 పరుగులు.. అదీనూ బంగ్లాదేశ్‌పై సాధించడం గమనార్హం. ఈ క్రమంలో కేఎల్ రాహుల్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగలింది.ఆసీస్‌తో సిరీస్‌కు ముందు 'వైస్ కెప్టెన్'గా ఉన్న కేఎల్ రాహుల్.. తాజాగా చివరి రెండు టెస్టులకు ప్రకటించిన స్క్వాడ్‌లో మాత్రం 'వైస్ కెప్టెన్' అనే ట్యాగ్ లేకపోవడం గమనార్హం. మరి మూడో టెస్టు ముందు బీసీసీఐ అతడికే అవకాశం ఇస్తుందా...? లేదా..? అనేది వేచి చూడాలి. ఉపసారథిగా ఉంటూ అత్యంత దారుణ ప్రదర్శన చేస్తున్న రాహుల్‌ను జట్టులో నుంచే తీసేయాలనే డిమాండ్లూ వినిపిస్తున్నాయి. కానీ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ మాత్రం 'మేం కేఎల్‌కు మద్దతుగా నిలుస్తాం.. తిరిగి గాడిలో పడగల నైపుణ్యం అతడిలో ఉందని నమ్ముతున్నాం'' అని రెండో టెస్టు మ్యాచ్ అనంతరం చెప్పాడు. అయితే, చివరి రెండు టెస్టులకు ప్రకటించిన జాబితాలో 'వైస్ కెప్టెన్సీ' పోవడం మాత్రం అతడికి హెచ్చరిక లాంటిదే. ఇలాగే కొనసాగితే జట్టులో స్థానం కూడా చేజారిపోయే ప్రమాదం లేకపోలేదు.టీ20ల్లో ఓపెనర్‌గా రాణించిన కేఎల్ రాహుల్.. టెస్టుల్లోకి వచ్చేసరికి ఆడలేకపోతున్నాడు. నిప్పులు చెరిగే కొత్త బంతులను అడ్డుకోవడంలో విఫలం కావడం మరింత కలవరపెడుతోంది. ఆరంభంలో ఆచితూచి ఆడి.. క్రీజ్‌లో పాతుకుపోయిన తర్వాత బ్యాట్‌ను ఝుళిపించడం సర్వసాధారణం. కానీ, రాహుల్

మాత్రం అటు డిఫెన్స్ ఆడలేక.. దూకుడుగా బ్యాటింగ్ చేయలేక ఇబ్బంది పడ్డాడు. ఉదాహరణకు తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో దాదాపు 12 ఓవర్ల పాటు క్రీజ్‌లో నిలబడిన రాహుల్ కేవలం 20 పరుగులను మాత్రమే సాధించాడు. బంతి ఎలా వస్తుందో ఓ అంచనాకు వచ్చినా సరే ప్రత్యర్థి బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించలేకపోతున్నాడు. మరోవైపు కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రం సెంచరీ బాదేశాడు. ఒత్తిడి లేనప్పుడే రాహుల్ సరిగా ఆడకపోతే ఎలా అనేది మాజీల ప్రశ్న. అయితే, అతడిని మిడిలార్డర్ పంపితే బెటర్ అనే వాదనా చర్చకు తెరలేసింది. ఓపెనర్‌గా మరొకరిని ఎంపిక చేసి.. ఎలాగూ కీపింగ్ చేస్తాడు కాబట్టి రాహుల్‌ను మిడిలార్డర్‌లో ఆడించాలనే సూచనలూ వచ్చాయి. పెద్దగా ఒత్తిడి ఉండదు కాబట్టి, ఫామ్‌ను అందుకోవడానికి అవకాశం ఉంటుందనేది వారి అభిప్రాయం.

మరి శ్రీకర్ స్థానానికి ముప్పు తప్పదా..?

ఇప్పటికే టీమ్‌ఇండియాలో స్థానాల కోసం తీవ్ర పోటీ నెలకొంది. అయినా సరే, వరుసగా విఫలమవుతున్న రాహుల్‌ను కొనసాగించడం సరైన నిర్ణయం కాదనే విమర్శ ఉంది. కనీసం బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు చేస్తే అయినా ఫామ్ అందిపుచ్చుకునే అవకాశం లేకపోలేదు. ఇప్పుడున్న జట్టులో రాహుల్ కోసం త్యాగం చేయాల్సిన పరిస్థితి యువ ఆటగాడు శ్రీకర్ భరత్‌కే ఉంటుంది. రాహుల్ స్వతహాగా కీపర్.. కాబట్టి తుది జట్టులో అదొక్క స్థానమే ఖాళీ అయ్యే అవకాశం ఉంది. శ్రీకర్‌ను పక్కన పెట్టి రాహుల్‌ను మిడిలార్డర్లో ఆడిస్తే.. ఓపెనర్‌గా యువ బ్యాటర్ శుభ్మన్ గిల్‌కు అవకాశం వస్తుంది. గిల్ ఇప్పటికే తన సత్తా ఏంటో నిరూపించుకొన్నాడు. కొత్తగా ప్రయత్నించాలని బీసీసీఐ భావిస్తే మాత్రం సూర్యకుమార్‌ను కూడా ఓపెనర్‌గా తీసుకురావచ్చు. అయితే, ఇటీవల కాలంలో టెస్టు ఫార్మాట్లో రాహుల్ పెద్దగా వికెట్ కీపింగ్ చేసిన దాఖలాలు లేవు. దాదాపు మూడు రోజులపాటు, అదీనూ స్పిన్ పిచ్‌లపై కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తించడం కఠినమైందే. అందుకే, ఈ అంశాన్నీ పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ, రెండో టెస్టులో స్వల్ప లక్ష్య ఛేదనలో శ్రీకర్ భరత్ దూకుడుగా ఆడటం అభిమానులను అలరించింది. దీంతో అతడిని ఓపెనర్‌గా పంపి, రాహుల్‌ను మిడిలార్డర్‌లో ఆడిస్తే మంచిదనే సూచనలు వచ్చాయి.

ఈ క్రమంలో మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మూడో టెస్టులో రాణిస్తేనే రాహుల్ 'టెస్టు' భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది. లేకపోతే చేజేతులా వచ్చిన అవకాశాలను చేజార్చుకొన్న ఆటగాడిగా మారిపోయే పరిస్థితి తలెత్తడం ఖాయం. ఇప్పటి వరకు 47 టెస్టులను ఆడిన కేఎల్ రాహుల్ 33.34 సగటుతో 2,642 పరుగులు సాధించాడు. అందులో 7 సెంచరీలు, 13 అర్ధశతకాలు ఉన్నాయి. రాహుల్ అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 199 పరుగులు.

ఉత్తమ కెప్టెన్‌గా రోహిత్ శర్మ..

కోహ్లి, బుమ్రాలకు అవార్డులు

ధోనీకి మొండిచెయ్యి

న్యూఢిల్లీ: తొట్ట తొలి ఐపీఎల్ వేలం (2008 ఫిబ్రవరి 20) జరిగి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్టార్ స్పోర్ట్స్ సంస్థ.. ఈఎస్‌పీఎన్ క్రిక్ ఇన్‌ఫో భాగస్వామ్యంలో ఐపీఎల్ ఇన్‌క్రెడిబుల్ అవార్డులను అనౌన్స్ చేసింది.మొత్తం ఆరు విభాగాల్లో విజేతలను ప్రకటించిన స్టార్ స్పోర్ట్స్-ఈఎస్‌పీఎన్ క్రిక్ ఇన్‌ఫో.. ఐపీఎల్ చరిత్రలో ఉత్తమ కెప్టెన్‌గా ముంబై ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మను ఎంపిక చేసింది. రోహిత్ 2013-22 మధ్యలో ముంబై ఇండియన్స్‌ను 5 సార్లు ఛాంపియన్‌గా నిలిపినందున అతన్ని ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసినట్లు స్టార్ స్పోర్ట్స్-ఈఎస్‌పీఎన్ క్రిక్ ఇన్‌ఫో సంయుక్త

ప్రకటన చేశాయి. కెప్టెన్‌గా రోహిత్ 143 మ్యాచ్‌లలో 56.64 విన్నింగ్ పర్సంటేజ్‌తో 79 సార్లు ముంబై ఇండియన్స్‌ను విజేతగా నిలిపాడు. ఈ విభాగంలో గౌతమ్ గంభీర్, ఎంఎస్ ధోని, లేట్ షేన్ వార్న్ నామినేట్ అయినప్పటికీ హిట్‌మ్యాన్‌నే అవార్డు వరించింది.ఉత్తమ బ్యాటర్ కేటగిరీ విషయానికొస్తే..ఈ విభాగంలో ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్, డేవిడ్ వార్నర్, సురేశ్ రైనా నామినేట్ కాగా.. ఏబీడీని అవార్డు వరించింది. మిస్టర్ 360 డిగ్రీస్ ప్లేయర్.. 2008-21 మధ్యకాలంలో 184 మ్యాచ్‌లలో 3 సెంచరీలు, 40 హాఫ్ సెంచరీల సాయంతో 39.71 సగటున 5162 పరుగులు చేశాడు. ఏబీడీ.. 2016 సీజన్‌లో ఆర్సీబీ తరపున 168.97 స్ట్రయిక్ రేట్‌తో 687 పరుగులు చేసి ఔరా అనిపించాడు.

ఓ సీజన్‌లో ఉత్తమ బ్యాటింగ్ కేటగిరిలో విరాట్ కోహ్లి, క్రిస్ గేల్, డేవిడ్ వార్నర్, జోస్ బట్లర్ పోటీ పడగా.. కోహ్లి విజేతగా నిలిచాడు. కోహ్లి.. 2016 సీజన్‌లో ఆర్సీబీ తరపున 152.03 స్ట్రయిక్ రేట్‌తో 973 పరుగులు సాధించాడు. ఈ అవార్డు ఆండ్రీ రసెల్‌ను వరించింది.ఉత్తమ బౌలర్ కేటగిరిలో రషీద్ ఖాన్, జస్ప్రీత్ బుమ్రా, సునీల్ నరైన్, యుజ్వేంద్ర చహల్ నామినేట్ కాగా.. బుమ్రా విజేతగా నిలిచాడు. ఐపీఎల్ సీజన్‌లో ఉత్తమ ప్రదర్శన కేటగిరీ విషయా నికొస్తే.. ఈ విభాగంలో సునీల్ నరైన్ (2012), రషీద్ ఖాన్ (2018), జోఫ్రా ఆర్చర్ (2020), యుజ్వేంద్ర చహల్ (2022) నామినేట్ కాగా.. చహల్‌ను ఈ అవార్డు వరించింది.

మా వాళ్లు చేసిన తప్పలివే..

అందుకే ఓడిపోయారు

ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్

న్యూఢిల్లీ: నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా.. ఇప్పుడు ఢిల్లీ టెస్టులోనూ అదే ఫలితాన్ని రిపీట్ చేసింది. కేవలం రెండున్నర రోజులలోనే మ్యాచ్‌ను భారత్ ముగిసింది. భారత స్పిన్నర్ల ధాటికి ఆసీస్ బ్యాటర్లు మరోసారి విలవిల్లాడారు. జడేజా, అశ్విన్ దెబ్బకు ఒక సెషన్‌లోనే ఆసీస్ 9 వికెట్లు కోల్పోవడం గమానార్హం. జడేజా బౌలింగ్‌ను ఎలా ఎదుర్కొవాలో తలలు పట్టుకున్న కంగారూలు.. ఆఖరికి స్వీప్, రివర్స్ స్వీప్ షాట్లు ఆడి తమ వికెట్లను కోల్పోయారు. ఇక తొలి రెండు టెస్టుల్లో కంగరూల ఘోర ప్రదర్శనపై ఆ జట్టు ఆ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ స్పందించాడు.ఈ సిరీస్‌కు ముందు భారత గడ్డపై ఎటవంటి వార్మప్ మ్యాచ్‌లు ఆడకపోవడం ఆస్ట్రేలియా చేసినఅతి పెద్ద తప్పు అని క్లార్క్ అభిప్రాయపడ్డాడు. కాగా వార్మప్ మ్యాచ్‌లకు బదులుగా పాట్ కమ్మిన్స్ బృందం బెంగళూరు సమీపంలో ఏర్పాటు చేసి న ఓ స్పెషల్ ట్రైనింగ్ క్యాంప్‌లో ప్రాక్టీస్ చేసింది.

ఆస్ట్రేలియా చేసిన తప్పులు ఇవే..

'తొలి రెండు టెస్టుల్లో మా జట్టు ప్రదర్శన చూసి నేను ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే ఈ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా ఒక ప్రాక్టీస్ మ్యాచ్ కూడా ఆడలేదు. అదే వారు చేసిన పెద్ద తప్పు. భారత పరిస్థితులకు అలవాటు పడాలంటే అక్కడ కనీసం ఒక్క వార్మప్ మ్యాచ్ అయినా ఆడాలి. కానీ మా జట్టు అది చేయలేదు. అదే విధంగా మొదటి టెస్టులో మా జట్టు ఎంపిక కూడా సరిగ్గా లేదు. అది వారు చేసిన రెండో తప్పు. తర్వాత రెండో టెస్టులో అనవసర స్వీప్ షాట్లు ఆడి పెవిలియన్‌కు చేరారు. ఇక్కడ పరిస్థితులు స్వీప్ షాట్లు ఆడడానికి సరికావు. అది ఇన్నింగ్స్ ఆరంభంలోనే మనకు అర్థమైంది. కానీ అది మా బ్యాటర్లకు ఎందుకు అర్థంకాలేదో తెలియడం లేదు. కనీసం ఆఖరి రెండు టెస్టులోనైనా మా జట్టు పోటీ ఇస్తుంది అని ఆశిస్తున్నాను' అని బిగ్ స్పోర్ట్స్ బ్రేక్‌ఫాస్ట్ పోడ్‌కాస్ట్‌తో క్లార్క్ పేర్కొన్నాడు. ఇక ఇరు జట్ల మధ్య మూడో టెస్టు ఇండోర్ వేదికగా మార్చి 1 నుంచి ప్రారంభం కానంది.

అత్యవసరంగా స్వదేశానికి ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్

న్యూఢిల్లీ: బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భారత్ 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. చివరి రెండు టెస్టులను డ్రా చేసినా చాలు సిరీస్ టీమ్‌ఇండియా సొంతమవుతుంది. స్పిన్ పిచ్‌లపై ఆసీస్ దారుణంగా విఫలం కావడం ఆ జట్టు అభిమానులకు రుచించడం లేదు. మరోవైపు ఆస్ట్రేలియా టెస్టు జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అత్యవసరంగా స్వదేశానికి బయల్దేరి వెళ్లాడు. ఈ మేరకు ఆసీస్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. వ్యక్తిగత కారణాల నిమిత్తం వెళ్లాల్సి వచ్చిందని పేర్కొంది. అయితే మూడో టెస్టు మ్యాచ్ నాటికి జట్టుతో చేరతాడని తెలిపింది.''కుటుంబ కారణాల వల్ల ప్యాట్ అత్యవసరంగా సిడ్నీ వెళ్లాడు. వారాంతంలో తిరిగి భారత్‌కు చేరుకొనే అవకాశం ఉంది. ఇండోర్ వేదికగా మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మూడో టెస్టుకు ముందే సన్నాహక శిబిరంతో చేరిపోతాడు. దయచేసి అతడి ప్రైవసీకి భంగం కలిగించవద్దని మీడియాకు విజ్ఞప్తి చేస్తున్నాం'' అని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన విడుదల చేసింది. రెండో టెస్టులో తలకు గాయం కావడంతో వైదొలిగిన డేవిడ్ వార్నర్ కూడా క్రీడా ప్రోటోకాల్ ప్రకారం మూడో టెస్టులో ఆడతాడా..? లేదా అనేది ఇంకా తెలియాల్సి ఉంది. రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో వార్నర్‌కు కంకషన్‌గా రెన్షా బ్యాటింగ్ చేశాడు. తొలి రెండు టెస్టుల్లో భారత్ చేతిలో ఘోర పరాభవం ఎదుర్కొన్న ఆసీస్.. మిగతా రెండు టెస్టుల్లోనూ విజయం సాధిస్తేనే కనీసం సిరీస్ సమమవుతుంది. కనీసం ఒక్కటి గెలిచినా ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్‌కు వెళ్లేందుకు అర్హత సాధిస్తుంది. సిరీస్ క్లీన్‌స్వీప్ అయితే మాత్రం ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం చేజారడంతో పాటు.. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకోవడం కష్టమయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

''ప్రెస్ కాన్ఫరెన్స్ అని నాకు తెలియదు''.. డీకే-మార్క్‌వా మధ్య ఫన్నీ కామెంట్రీ

న్యూఢిల్లీ: భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ ఆసక్తికరంగా సాగుతోంది. ఇప్పటికే వరుసగా రెండు టెస్టుల్లో గెలిచి టీమ్‌ఇండియా ఊపుమీదుంది. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్ సందర్భంగా కామెంటేటర్లు దినేశ్ కార్తిక్, మార్క్ వా మధ్య కాస్త ఫన్నీ కామెంట్రీ నడిచింది. ఆ మ్యాచ్‌లో భారత్ ఛేదన చేస్తున్నప్పుడు పుజారాకు ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సెట్ చేసిన ఫీల్డింగ్‌పై మార్క్‌వా అసహనం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా మరో కామెంటేటర్ దినేశ్ కార్తిక్ వరుసగా ప్రశ్నలు సంధించడంతో పాపం మార్క్‌వా చిరుకోపం ప్రదర్శించాడు. ఇదేమీ ప్రెస్ కాన్ఫరెన్స్ కాదని సునిశితంగా కౌంటర్ ఇచ్చాడు.పుజారా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు డీప్ పాయింట్‌లోఫీల్డర్‌ను పెట్టకుండా.. బ్యాటర్‌కు దగ్గరగా ఆఫ్‌సైడ్ ఉంచితే సరిపోయేదని మార్క్‌వా వ్యాఖ్యానించాడు. ఈ క్రమంలో దినేశ్ కార్తిక్ స్పందిస్తూ.. ''అయితే, మీరు ఇలాంటి ఫీల్డింగ్‌తో సంతోషంగా లేరు. రోహిత్ శర్మకూ అలా దగ్గరగా ఎవరూ లేరు. అప్పుడైతే మీకు ఓకేనా..? మీరు కూడా కెప్టెన్‌గా ఉండుంటే ఇలానే చేసేవారా..? అని అడిగాడు.మార్క్‌వా సమాధానం ఇస్తూ.. ''నేను అక్కడ రోహిత్ శర్మ గురించి మాట్లాడటం లేదు. డీకే, అతడు పూర్తిగా విభిన్నమైన ఆటగాడు. కానీ, పుజారా కోసం ఆఫ్‌సైడ్ తీసుకురావాలని నేను చెబుతున్నా. అక్కడ వికెట్ వచ్చే అవకాశం ఉంది. నేను కెప్టెన్ అయితే ఇలానే చేస్తా'' అని చెప్పాడు.మళ్లీ డీకే... ''నిజమే, కానీ అతడు ట్రాప్‌లో పడతాడని మాత్రం అనుకోడానికి లేదు. అతడికి చాలా సమయం ఉందనిపిస్తోంది..?'' అని అనగానే మార్క్‌వా కాస్త అసహనానికి గురవుతాడు.

''ఇది ప్రెస్ కాన్ఫరెన్స్ అని నాకు తెలియదు.. సెషన్‌కు ఒక్కో ప్రశ్న సంధిస్తున్నావు. అవునా..? అని మార్క్‌వా అనగానే మరో వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ మధ్యలో కల్పించుకొని ''నేను ఇక్కడికి వచ్చేశా'' అంటూ వాతావారణాన్ని చల్లబరిచేందుకు ప్రయత్నించాడు.

ఆ విషయాల్లో అలు అర్జున్‌ను చూస్తే గర్వంగా ఉంటుంది..

తొలి సినిమా నుంచి ప్రతి మూవీలోనూ ప్రత్యేకత చాటుకుంటూ గుర్తింపు తెచ్చుకున్నాడు అల్లు అర్జున్. పాన్ ఇండియా స్టార్‌గా ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన తండ్రి అల్లు అరవింద్ మాట్లాడుతూ తనకు రెండు విషయాల్లో అల్లు అర్జున్ ని చూస్తే గర్వంగా ఉంటుందని తెలిపారు. ''గతంలో నేను బయటకు వెళ్లినప్పుడు జనాలు నన్ను గుర్తుపట్టి నా దగ్గరకు వచ్చేవాళ్లు. నా సినిమాలు చూశామని, నచ్చాయని చెబుతుండేవాళ్లు. ఇప్పుడు నా దగ్గరకు వస్తే ఎలా ఉన్నారు సర్.. మీ అబ్బాయి ఎలా ఉన్నాడు? అని అడుగుతున్నారు. అంతే కాదు.. వాళ్ల పిల్లలకు నన్ను చూపించి 'ఆయన ఎవరో తెలుసా.. మీ అభిమాన హీరో అల్లు అర్జున్ వాళ్ల నాన్న' అని చెబుతున్నారు. ఒక తండ్రిగా నాకు అది గర్వకారణం. రెండోది.. నేను అల్లుఅర్జున్‌ను సినిమాలకు పరిచయం చేయడం. తనని ఇండస్ట్రీకి పరిచయం చేసినందుకు నేను గర్వపడుతున్నాను. మేమంతా ఒకే ఇంట్లో ఉంటాం. మేము ప్రతిదాని గురించి మాట్లాడుకుంటాం'' అని అల్లు అరవింద్ తెలిపారు.ఇక అల్లు అర్జున్ కూతురు అల్లు అర్హ గురించి మాట్లాడుతూ.. ''నా మనవరాలు కూడా ఇప్పుడు సినిమాల్లోకి వచ్చేసింది. సమంత కీలక పాత్రలో తెరకెక్కుతోన్న 'శాకుంతలం'లో ఓ చిన్నపాత్రలో నటించింది. తను చాలా ఎనర్జిటిక్. మేమంతా తనని వెండితెరపై చూడడానికి చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాం'' అని అన్నారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప2' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఇటీవల వైజాగ్‌లో ఈ సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.

ఆ రీమేక్‌పైనే నాగ్ ఆశలన్నీ..

టాలీవుడ్ సీనియర్ హీరోలు.. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్.. వరుస సినిమాలు, పాన్ ఇండియా సినిమాలు అని దూసుకుపోతుంటే.. అక్కినేని నాగార్జున మాత్రం నెమ్మదిగా అడుగులు వేస్తున్నాడు. ఘోస్ట్ వచ్చి దాదాపు 6 నెలలు గడిచిపోయాయి. ఇప్పటివరకు నాగ్ నుంచి తదుపరి సినిమా ప్రకటన వచ్చింది లేదు. అయితే సినిమాల విషయాలలో ఆచితూచి అడుగులు వేస్తున్న నాగ్ ప్రస్తుతం రచయిత ప్రసన్న కుమార్ బెజవాడను దర్శకుడుగా పరిచయం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమా మలయాళ మూవీకి రీమేక్ అంట. కథను మాత్రం తీసుకొని తెలుగు నేటివిటీకి తగ్గట్టు మార్పులు చేయనున్నారట. ఇంతకూ ఆ రీమేక్ సినిమా ఏంటి అంటే మలయాళంలో సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న 'పెరింజు మరియమ్ జోస్'.జోజు జార్జ్ హీరోగా నటించిన ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ నాగ్ బాగా నచ్చడంతో పాటు తెలుగువారు కూడా మెచ్చుకుంటారని నాగ్ ఈ రీమేక్ హక్కులను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ చిత్రంలో నాగ్‌తో పాటు మరో కుర్ర హీరోలు కూడా నటిస్తున్నారట. కీలక పాత్రలో అల్లరి నరేష్, మరొక ముఖ్య పాత్రలో రాజ్ తరుణ్ నటిస్తున్నట్లు చెప్తున్నారు. ఇక ఈ విషయం తెలియడంతో ఇప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు మొదలయ్యాయి. వచ్చే నెల మొదటివారంలో ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లనుందని సమాచారం. మరి ఈ రీమేక్ కోసం నాగ్ మొట్ట మొదటిసారి కుర్ర హీరోలతో జత కడుతున్నాడు. ఈ సినిమాపై నాగ్ ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. మల్టీస్టారర్ అని చెప్పలేం కానీ, ఈ కుర్ర హీరోలు కూడా మంచి సినిమాలు చేసినవారే.. దీంతో వీరి కాంబో అదిరి పోతుందని టాక్. మరి ఈ ఏడాది నాగ్ ఈ రీమేక్ తో ఏమైనా హిట్ అందుకుంటాడేమో చూడాలి.

మనం సినిమా

సినిమా ప్రియులకు ఇక పండగే..

కార్లలో కూర్చొనే సినిమా చూడొచ్చు

సినిమా ప్రియులకు పండగ అనే చెప్పాలి. ఎంచక్కా సొంత కార్లను లోపలి వరకూ డ్రైవ్ చేసుకుంటూ వెళ్లి అక్కడుండే పెద్ద స్క్రీన్ మీద సినిమా చూస్తూ ఎంజాయ్ చేయవచ్చు. అక్కడే లభించే కావాల్సిన పుడ్డు ఆర్డర్ చేసుకొని కారు సీట్లోనే కూర్చొని పెద్ద తెరపై సినిమాను ఆస్వాదించవచ్చు. ఇది ఎక్కడో కదండోయ్ హైదరాబాద్‌లోనే. నగరంలో మరో వినోద కేంద్రం త్వరలో అందుబాటులోకి రానుంది. భాగ్యనగర వాసులకు కనువిందు చేయనుంది. ఇప్పటిదాకా ఇతర నగరాలకే పరిమితం అయిన డ్రైవ్ - ఇన్ ఓపెన్ ఎయిర్ థియేటర్ ఇక హైదరాబాద్‌లో కూడా కొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. దీంతో ఇకపై సినిమాకు వెళ్లడంలో కొత్త అర్థం రానుంది. ఈ డ్రైవ్ - ఇన్ థియేటర్ రాకతో సినిమా ప్రియులకు ఇక పండగ వాతవరణమే.

ఎక్కడ అంటే..

హైదరాబాద్‌లో తొలి డ్రైవ్ ఇన్ థియేటర్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఏర్పాటు కానుంది. ఇది భారతదేశంలోనే మొదటి ఎయిర్‌పోర్ట్ డ్రైవ్-ఇన్ థియేటర్. స్టార్లిట్ సినిమాస్ వంటి సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో డ్రైవ్-ఇన్ థియేటర్లను నడుపుతున్నప్పటికీ, ఇది రెగ్యులర్‌గా అందుబాటులో లేదు. కానీ, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో త్వరలో ప్రారంభించనున్న డ్రైవ్-ఇన్ థియేటర్‌ను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నారు. ఆర్జిఐ ఎయిర్‌పోర్ట్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన శాశ్వత డ్రైవ్-ఇన్ ఓపెన్ థియేటర్‌తో నగరవాసులు సినిమాకు వెళ్లడంతో కొత్త అనుభూతిని కలిగిస్తుంది. విమానాశ్రయం చుట్టుపక్కల అందమైన ప్రదేశాల్లో, ప్రశాంత వాతావరణంలో సినిమా చూసే ఆహ్లాదకరమైన అనుభూతిని ప్రేక్షకులు పొందనున్నారు. అంతేకాదండోయ్ ఆక్వా గోల్ఫ్ కోర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు.

ఆస్కార్ ఆశలు రేకెత్తిస్తున్న బ్రిటిష్ అవార్డులు!

ఆస్కార్ బరిలో 'బిగ్ ఫైవ్'గా పేర్కొనే బెస్ట్ ఫిలిమ్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రెస్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ స్క్రీన్ ప్లే విభాగాల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి 'బ్రిటిష్ ఫిలిమ్ అవార్డులు'. ఫిబ్రవరి 19న జరిగిన 'బ్రిటిష్ ఫిలిమ్ అవార్డుల'లో విజయం సాధించిన వారందరిలో చాలామంది ఆస్కార్ నామినేషన్లు కూడా సంపాదించారు. ఆస్కార్ అవార్డులపై ఈ బ్రిటిష్ అవార్డు ప్రభావమూ ఉంటుందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. దాంతో ఇక్కడ విజేతలుగా నిలచిన వారిలో 'ఆస్కార్ ఆశలు' రెట్టింపయ్యాయని తెలుస్తోంది.అయితే బ్రిటిష్ అవార్డుల నామినేషన్లను, ఆస్కార్ నామినేషన్లను పరిశీలిస్తే వింతగానూ అనిపిస్తుంది. బ్రిటిష్ అవార్డుల్లో 'ఆల్ క్వైట్ ఆన్ ద వెస్ట్రన్ ఫ్రంట్' సినిమా ఏకంగా 14 నామినేషన్లు సంపాదించి, ఏడు అవార్డులను సొంతం చేసుకుంది. అయితే ఈ సినిమాకు ఆస్కార్ బరిలో కేవలం తొమ్మిది నామినేషన్లే దక్కాయి. దీనికి పోటీగా ఆస్కార్ బరిలో తన సత్తా చాటుకున్న 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ ఒన్స్' చిత్రం ఏకంగా 11 ఆస్కార్ నామినేషన్లు సంపాదించింది. కానీ, బ్రిటిష్ అవార్డుల్లో మాత్రం ఈ సినిమా తక్కువ నామినేషన్లు పోగేసి, చివరకు ఒకే ఒక్క 'బెస్ట్ ఎడిటర్' విభాగంలో విజేతగా నిలిచింది. చిత్రమేమిటంటే - బ్రిటిష్ అవార్డుల్లో 'బెస్ట్ డైరెక్షన్' విభాగంలో నామినేషన్ పొంది, విజేతగానూ నిలచిన 'ఆల్ క్వైట్ ఆన్ ద వెస్ట్రన్ ఫ్రంట్' దర్శకుడు ఎడ్వర్డ్ బెర్గర్ ఆస్కార్ బరిలో కనీసం నామినేషన్ దక్కించుకోకపోవడం విశేషం! ఇలా బ్రిటిష్ అవార్డుల్లో సత్తా చాటిన 'ఆల్ క్వైట్ ఆన్ ద వెస్ట్రన్ ఫ్రంట్' ఆస్కార్ అవార్డుల్లో ఏ మేరకు సాగుతుందో చూడాలన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఇదిలా ఉంటే, అక్కడా ఇక్కడా నామినేషన్లు సంపాదించినవారిలో 'బ్రిటిష్ అవార్డులు' ఆశలు రేకెత్తిస్తున్నాయి. బెస్ట్ పిక్చర్ విభాగంలో బ్రిటిష్ అవార్డు సంపాదించిన 'ఆల్ క్వైట్ ఆన్ ద వెస్ట్రన్ ఫ్రంట్' నిర్మాతల ఆశలు రెట్టింపయ్యాయి. అలాగే 'బెస్ట్ యాక్టర్' విభాగంలో బ్రిటిష్ అవార్డు పొందిన 'ఎల్విస్' సినిమా యాక్టర్ ఆస్టిన్ బట్లర్‌కు కూడా ఆస్కార్ ఖాయమని విశ్లేషకులు చెబుతున్నారు. 'టార్' సినిమాతో ఉత్తమ నటిగా బ్రిటిష్ అవార్డు అందుకున్న కేట్ బ్లాంచెట్‌కు ఆస్కార్ కూడా వచ్చే అవకాశం ఉందని విశేషంగా వినిపిస్తోంది. ఆంగ్ల చిత్రం 'బన్షీస్ ఆఫ్ ఇన్ షెరిన్' చిత్రం ద్వారా బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్‌గా బ్రెండాన్ గ్లీసన్, అదే చిత్రం ద్వారా బెస్ట్ సపోర్టింగ్ యాక్ట్రెస్‌గా కెర్రీ కాండన్ బ్రిటిష్ అవార్డులు సొంతం చేసుకున్నారు. వీరు కూడా ఆస్కార్ నామినేషన్లు పొందిన వారే. బ్రిటిష్ అవార్డుల్ల